ఆదివారము

Reg. No. M. 4479.
315424
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 19-7-42 * No. 7

'స్వాతంత్ర్య సంపాదనకు ఇదే తుదిప్రయత్నం'

భారతదేశం స్వాతంత్ర్యం బడసినట్టయితే యుద్ధం మిత్రరాజ్యాలకనుకూలించును

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం

శ్రీసాంబమూర్తి రాజీనామా

(1)

కాంగ్రెసు అధ్యక్షునితో ఉత్తరప్రత్యుత్తరాలు

స్పీకరును గురించి సి. ఆర్. ప్రశంస

మదరాసు, జూలై 18:—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు, మదరాసు అసెంబ్లీ స్పీకరుపదవికి, సభ్యత్వమునకు రాజీనామా నిచ్చినవారు కాంగ్రెసు సభ్యత్వమునకుగూడ రాజీనామా నిచ్చిరి. వారికి, కాంగ్రెసు అధ్యక్షునకు యీ దినవుత్తర ప్రత్యుత్తరములు జరిగినవి:—

కాంగ్రెసు అధ్యక్షులు అజదుగారు వార్ధానుండి జులై 9వ తేదీన సాంబమూర్తిగారికి వ్రాసినలేఖ:—

"ప్రియమైన సాంబమూర్తిగారికి! మీరు పంపిన యీదినవ తంతివార్త అందినది:— 'స్పీకరు వ్యవహారం రాష్ట్రీయ కాంగ్రెసు కార్యవర్గంవారు నిర్ణయించుటకు వర్కింగుకమిటీవారు నిర్ణయించియున్నచో నా కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా నంగీకరించండి. అసెంబ్లీ సభ్యత్వం స్పీకరు పదవికిగూడ రాజీనామా నిచ్చుచున్నాను.'

ఈ తంతివార్తలో మీరు సూచించిన వ్యవహారం వర్కింగుకమిటీవారు చర్చింపనేలేదు ఏమన, అది మొదట రాష్ట్రీకాంగ్రెసుసంఘంవారే నిర్ణయించవలసిన విషయం. గనుక-(సం) ఎ. కె. అజదు."

సాంబమూర్తిగారు జులయి 16వ తేదీన అజదుగారికి వ్రాసినలేఖ:—

"ఆర్యా, జూను 15వ తేదీనే వ్రాసినలేఖ జులయి 8వ తేదీన పంపిన తంతివార్త, దానికి మీరు జులయి 9వ తేదీన పంపిన జవాబు గమనించగ, నాకు చాల అసంతృప్తి కలిగెను. ఇంత ముఖ్యమయిన విషయం, స్పీకరుపదవియొక్క గౌరవమునకు సంబంధించిన విషయం. ఆతనికి పార్టీసంస్థకు సంబంధించిన విషయమునందు మీరు జోక్యంకలిగించుకొనుట భావ్యంకాదని ఎంచి, రాష్ట్రీకాంగ్రెసు కార్యవర్గానికి, సామాన్య వ్యవహారములందు శిక్షణచర్యలకు సంబంధించిన నిబంధనలప్రకారం పరిష్కరించుటకు విడిచిపెట్టుట నాకు చాల ఆశ్చర్యంకలిగించింది. కావున నేను నా తంతివార్తలో సూచించినప్రకారం కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా నివ్వక తప్పదని భావించుచున్నాను. ఈ లేఖ కాపీ ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెసు సంఘానికి పంపుచున్నాను. అసెంబ్లీసభ్యత్వం అధ్యక్షుత రాజీనామాలగూర్చి సర్దారు పటేలుగారికిగూడ తెలిపితిని.

"మన ఉత్తరప్రత్యుత్తరములు పత్రికలకు పంపుచున్నాను."

రాజాజి ప్రశంస

సి. రాజగోపాలాచారిగారు యిట్లు వ్రాయుచున్నారు:—

"సాంబమూర్తిగారు అధ్యక్షులుగనున్నంత కాలంలో జరిగినంత ఎక్కువపని, అంత పూర్తిగ సమర్థమగు చర్చలతో యింకో అధ్యక్షు డెవ్వడు జరిపియుండడు. ప్రతికూల పక్షసభ్యు లెవ్వరు మాట్లాడగోరి నిరాకరింపబడలేదు. శాసనసభలలో ఉపన్యాసాల ధోరణి, వాటికి వినియోగించేకాలము యితర చోట్ల యితరుల కిచ్చే ఉపన్యాసాలు, కోర్టులలో వాదనలవలె నుండరాదని సభ్యులు సుస్థిరమగునట్లు చేసిరి. ప్రతికూలపక్షంవారికే మాట్లాడుటకు ఎక్కువ అవకాశా లిస్తున్నారని ప్రభుత్వ పక్షంవారు మొదట అనుకొని ఆశ్చర్యపోయిరి. కాని ప్రభుత్వంవారు పనిజరుగుటే ప్రధానంగా నెంచుచున్నారని యు పంచుకొంటే హాలు నిక్కువ అని సూచించుటకు ప్రతికూలపక్షంవారికి పూర్తి అవకాశ మిచ్చుటవసర మనియు, తరువాత గుర్తించిరి. "ప్రభుత్వం అధికారం స్వీకరించిన పిదప, శాసనాలు చేయడమే ప్రధానంగా నుండునని, తమ సభ్యులు ఎక్కువగా మాట్లాడుటకు ప్రోత్సహించరు." అని బాహ్యులనుగా నన్న మాటలయందు సత్యము సుస్పష్టమయింది.

ఇంగ్లాండులోనే ఇండియాలో గూడ న్యాయబుద్ధి గలవారికి "తన మనుకటి పార్టీ అభిమానాలు పూర్తిగ పక్కనిపెట్టి, కేవలం నిష్పాక్షికంగా నుండుటకు" వీలున్నదని సాంబమూర్తిగారు చూపుచున్నారు. ఇదివరకు తాను చేసిన పని, తన ప్రకృతి ననుసరించి, తనకర్తవ్యమని నిర్ణయించి, నిరోధించుకొని సాంబమూర్తిగారు అధ్యక్షపదవి స్వీకరించినప్పటికే తన పార్టీ అభిమానమును విడనాడి నిష్పాక్షపాతంగా ప్రవర్తించిరి.

సాంబమూర్తిగారు పదవి వదలవలసివచ్చిన కారణాలు యిపుడు ఎందుకు పేర్కొంచుటలదు? అందరికి తెలుసును. కాని సభ్యులందరును వారి రాజీనామాకు విచారింపకుండుదురని నమ్ముచున్నాను."

'బ్రిటనుకు ఉపద్రవం'

ఆంగ్లమంత్రి హెచ్చరిక

'రష్యాలో హిట్లరుకు అపజయం తప్పదు'

లండను, జూలై 18:—

"బ్రిటనుకు యిప్పుడు మహోపద్రవము కలిగియున్నది. బ్రిటనుకై యుద్ధము జరిగిన కాలమునుండియు నిప్పటివరకు యింత ఉపద్రవము మనకెన్నడు కలిగి యుండలేదు. గతించినకాలమున మన మెదుర్కొన్న ఉపద్రవములకంటె ముందు రానున్న 80 రోజులలో మన మెదుర్కొనవలసిన ఉపద్రవములు యెక్కువగా నుండును." అని శనివారము మధ్యాహ్నము ఆల్‌డర్‌షాటులో నుపన్యసించుచు, ఉత్పత్తిశాఖామంత్రి ఆలివర్ లిటిల్‌టనుగారు చెప్పిరి.

ఉత్తర రష్యాసేనలకు కాకససు నూనె అందకుండజేయుటకు జర్మనులు గావించుచున్నప్రయత్నము, మెంత ఉపద్రవకరమైనదో అమెరికానుండి వచ్చు సప్లయిలను బలిగొనుటకు జర్మను జలాంతర్గాములు చేయుచున్న ప్రయత్నమెంత ఉపద్రవకరమైనదో ఉపన్యాస ప్రారంభమున లిటిల్‌టన్‌గారు స్పష్టముగావించిరి. పూర్వార్థగోళములో నెప్పుడుబట్టిన నప్పుడు గొప్ప యుద్ధము ప్రారంభము కావచ్చునని ఆయన చెప్పెను.

రష్యాకు సప్లయిలు

రష్యాకు పంపిన సప్లయిల విషయమై లిటిల్‌టనుగారు యిట్లు చెప్పిరి:—

మనము వాగ్దానముచేసిన సప్లయిలనన్నిటిని రష్యాకు పంపియుంటిమి. 9 మాసములలో 2 వేల టాంకులు రష్యాకు పంపితిమని ప్రధాని కామన్సులో ప్రకటించియే యుండెను. వారమునకు 5 టాంకుల చొప్పున మనము రష్యాకు పంపుచుంటిమి.

జూన్ ఆఖరువరకు మనము పంపవాగ్దానము చేసిన విమానములకంటె 100 కి 11 వంతులు యెక్కువగా మే ఆఖరులోగానే మనము పంపియుంటిమి. మన దేశములోను, మధ్యప్రాచ్యములోను మనకు విమానములు అత్యావసరముగా కావలసియుండినను మనము వాటిని రష్యాకు పంపితిమి. కనుక యుద్ధసామగ్రి విషయమున మనము మనమిత్రులకు చేయగల సహాయమంతయు చేసితిమని నిశ్చయముగా నెప్పవచ్చును. ఇప్పుడు రష్యాలో హిట్లరు పోటు ప్రారంభించియున్నాడు. ఈ పోటును రష్యావారు ధైర్యసాహసములతో నెదుర్కొనెదరని తలపవచ్చును. మనమిత్రులు ధైర్యసాహసముతో చేయుచున్న పోరాటమును మనము ప్రశంసాభావముతో తిలకించుచుండెదము. రష్యాలో నెపోలియనుకు అపజయము కలిగి

(6 వ కాలము చూడుము)

దండయాత్ర నెదుర్కొటానికి సర్వసిద్ధం



బ్రిటను రక్షణసర్వాధికారి జెనరలు సర్ ఆలన్‌బ్రూకు (కుడివైపు) లెఫ్టినెంటు-జెనరలు హెచ్. కె. లాయిడు (జెనరల్ స్టాఫ్‌ఛీఫ్)తో బ్రిటిషుసటాన్ని చూస్తూ దండయాత్ర నెదుర్కొనుటను చర్చిస్తున్నారు.

రాస్టాఫ్, స్టాలిన్‌గ్రాడువైపు జర్మనుల పురోగమనము

రష్యాయుద్ధములో చాల విషమపరివర్తనము

వారోనెజ్ ప్రాంతమున రష్యావారి తిరుగుబోట్లు

మిల్లరోవా దక్షిణమున గొప్పయుద్ధము జరుగుచున్నది

మాస్కో, జూలై 18:—

రాయిటర్ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

దినవహాక్ ప్రాంతములో జర్మనులు టాంకుల నిర్మాణమునకు ప్రసిద్ధిగాంచిన స్టాలిన్‌గ్రాడ్‌వైపును, కాకససుకు ద్వారమగు రాస్టాఫ్‌వైపును బలీయముగ పోట్లుగావించుచున్నారు. రష్యాసేనాధిపతియగు మార్షల్ టిమోషెంకో జర్మనులకు తీవ్రముగా ప్రతిఘటించుచున్నాడు. రష్యనుల ప్రతిఘటన నానాటికి హెచ్చుచున్నది. రాస్టాఫ్, స్టాలిన్‌గ్రాడ్లవైపు జర్మనులు గొచ్చుకొని వచ్చుచుండుట రష్యాయుద్ధములో నత్యంతవిషమపరివర్తనముగా నున్నది. జర్మనులు రాస్టాఫ్‌మీదికి జట్లునున్నమార్గములలో చాల ముఖ్యమైన ఒక మన్ద పట్టుగని కేటు. జర్మనుల పురోగమనమువలన తగుగుట ఉపద్రవ మేర్పడును. దక్షిణముగా అజాఫ్ సముద్రతీరమువైపు జర్మనులు గొచ్చుకొని వచ్చుటో, రాస్టాఫ్‌లతోను, బొగ్గుగనులతోను, ఇనుముతోను నిండిన రోస్టోవ్ జిల్లాను జర్మనులు చుట్టముట్టిన వారగుదురు.

కొన్నాళ్లక్రిందట జర్మనులు పట్టుకొనియుండిన మిల్లరోవా దక్షిణముగా నిండిన కొప్ప యుద్ధము జరుగుచున్నది. రష్యసేనలకు ముందు పట్టుగానున్న పట్టణములను, గ్రామములను జర్మనులు కైవశము చేయుచున్నారు సోవియటుసేనల వెనుకత్రోసి ప్రతిఘటించుటకై జర్మనులు ఆకాశగోడుసులలో పైనికులను దింపుచున్నారు.

రాస్టాఫ్‌వైపు జర్మనుల పురోగమనము

మాస్కో, జులై 18:—

రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఇదివరకు రాస్టాఫ్, కాకససుద్వారముల వద్దకు జర్మనులు కొద్ది మీరలలో ముందుకు వచ్చుచుండిరి. ఇప్పుడు యెక్కువ మేరలలో వారు ముందుకు వచ్చుచున్నారు. క్రొన్నాళ్లక్రిందట జర్మనులు మిల్లరోవా ఆగ్నేయమున పోరాడుచుండిరి. నిన్న వారు మిల్లరోవా దక్షిణముగా రష్యావారి రక్షణశ్రేణులను భేదించి ముందుకు వచ్చిరి. రాస్టాఫ్‌పనులలో ముఖ్యస్థలమగు కామెన్సుకు జర్మనులు యిప్పుడు దగ్గరగా వచ్చిరి. ఈ స్థలము ప్రధాన రైల్వేలైనకు యింకా సుమారు 40 మైళ్లే దూరములో నున్నది. ఈ ప్రాంతమున జర్మనులు ఉత్తరమునుండి గాడి చేయకుండ రాస్టాఫ్‌లో నని రష్యావారికి ఆజ్ఞగా నున్నది. జర్మనుల పురోగమనము నాలుగ్యము చేయుటకు జర్మను సేనల పార్శ్వప్రదేశమున రష్యావారు దాడులు గావించుచున్నారు. జర్మనులు జనసంఖ్యలో హెచ్చుగా నున్నారు. చాల ప్రాంతములలో

(2-వ పేజి చూడుము)

రష్యావై జపాను దండెత్తునా?

జపాను సేనలు సైబీరియా సరిహద్దులకు పంపబడుట

న్యూయార్కు, జూలై 19:—

అమెరికాలోని న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:— సుదూర ప్రాచ్యములోని నమ్మకమైన వారిద్వారా అమెరికాకు యీక్రింది వార్తలు వచ్చినవి:—

రష్యాలో జర్మనులు రాస్టోవుమీగాని, స్టాలిన్‌గ్రాడుమీగాని అటువంటి ప్రధానస్థానములను ఆక్రమించిన పిమ్మట రష్యావైపు జపాను దండెత్తునని యిట్లెన్నియ్యము జర్మనీతో జపాను ఇటీవలే చేసికొనియున్న దనియు తెలియుచున్నది. రష్యాయుద్ధతూర్పుకోస్తామీదనున్న వ్లాడివాస్టకు దక్షిణపు జపానువారు ఆక్రమించి యున్నారు.

మీదకు జపానువారు దండెత్తితే అందులో వింతగాని విపరీతవిషయంగాని ఏమీ యుండదని అమెరికాలో అనుకొనుచున్నారు. ఆ ప్రాంతంలో రష్యాకు అమెరికాకు మధ్యనున్న అలూషియను దీవులలోనికిస్కాటు, ఆకాయను, అట్టును జపానువారు గతవారకే ఆక్రమించియున్నారు. బహుశః తిరిగి రష్యాలోని సైబీరియామీదకుగాని, కాయిటుమీదగాని, జపానువారు దండెత్తుటకు వీలుగా ముందుగానే ఆ దీవులను జపానువారు ఆక్రమించి యున్నారు.

కాంగ్రెసు సభ్యులు యుద్ధ సప్లయిలు చేయవచ్చునా?

గాంధీ మహాత్ముని ప్రత్యుత్తరము

అహమ్మదాబాదు, జూలై 19.—

యుద్ధసామగ్రి సప్లయి కంట్రాక్టులను కాంగ్రెసు కమిటీ మెంబర్లు స్వీకరింపవచ్చునా? అను విషయమై గాంధి మహాత్ముడు నేడు హరిజన పత్రికలో ఇట్లు వ్రాసెను:— ఈ ధర్మసందేహమును కాంగ్రెసు వర్కింగు కమిటీవారినే అడుగవలెను కాని, కాంగ్రెసుసభ్యులు అట్టి కంట్రాక్టులను స్వీకరింపరాదనియే నా అభిప్రాయము.

(7 వ కాలము తరువాయి)

నట్లు హిట్లరుకుగూడ అపజయము కలుగక తప్పదు. గతమహాయుద్ధములో నన్నిరంగములలోను హతులైనజర్మనులకంటె ఎక్కువమంది జర్మనులిప్పుడు ఒక్క రష్యాలోనే హతులైరి.

రష్యా ప్రజలు, యీనాడు ప్రకటించుచున్న ధైర్యసాహసములు అపూర్వములు. జర్మనులను తరుమునపి, స్వాతంత్ర్యము పొందుటకు రష్యావారు దీక్షతో పనిచేయుచున్నారు. మరే దేశమువారును అంత దీక్షతో పనిచేయుట లేదు.

రష్యావారు తిరుగుదాడిచేసి జర్మనుల పురోగమనము నాపుదురని మనము ఆశింపవచ్చును.

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేల వాడి సుగుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 12 అ.

సూర్యకువారి: "రీటా మంచి సువాసన కలిగి, వాడిన వారికి ఎంతో చల్లదనమును చేకూర్చును. ఇకమీదట ఎల్లప్పుడు రీటానే వాడవలయునని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని." సీకో కంపెనీ, 131 బ్రాడ్వే, మద్రాసు



కావలెను

నూలు, గుడ్డల జేళ్లనుండి తీయబడిన సెకండ్‌హాండ్ యినుపకట్లు (hoop iron) కావలెను. మిగతవివరములకు V.C.M. SAMY CHETTY & SONS, 16/333, Edayar St., Coimbatore.

రు. 2500 బహుమతి
సిద్ధకవచ

ఈ కవచమునుయొక్క శక్తివలన యెట్టివారైనను మీకు వందలసుగురు. అది దుష్టగ్రహముల జయించి, శత్రువుల నణచి పరీక్షలలోను, వ్యాజ్యములలోను, లాటరీలోను, రేసులలోను, సేవలలోను, జయముకల్గించును. మగశిశువు కల్గును. దురదృష్టములను తప్పించుకొందురు. సంపదను వేకూర్చును. తలపెట్టిన ప్రతికార్యములలోను జయము కల్గును. రాగి కేసు వెల రూ. 1-4 (రూ. 3/- లకు మూడు) వండికేసు రూ. 1-15, బంగారు కేసు రూ. 3-12, నెం 5 రు ప్రత్యేకమైనది రూ. 5-4, పోస్టేజి వేరు.

షరా:—ఇది మీకు నచ్చనిచో ఖరీదు వాపసుచేయబడును.

కవచము నిమ్త్రియోజనమని ఋజువు పర్చినచో రు. 2,500 బహుమతి. 7(2-94)

SHRI MAHA LAKSHMI JYOTISH ASHRAM (A. Pt. M.) P. B. 232, Lahore.

గాలియీత గ్రంథకర్తగారి
యోగచూర్ణము

(బలవర్ధక ఆహారము - ఔషధము గాదు)

"శతకోటి దరిద్రులకు అనంతకోటి పుపాయములు" అని ఒక సామెతగలదు. ఇది నా పట్ల మిక్కిలి సార్థకమైనది. నేను గాలియీ యీరుటను అధ్యయించు కాలములో ఒక్కొక్కప్పుడు పాలు, పెరుగు, వెన్న, మీగడ, సెయ్యి మొదలగు పోషక పదార్థములు దొరకక పోవుచుండేవి. అట్టిచోట గలుగు బాధను నివారించుటకై ఆయుర్వేద, ప్రకృతి, యోగశాస్త్రాలను సారముగా నొక చూర్ణమును తయారుచేసి వాడుకొనుచుండేని. ఇందువలన పై పాలు వగైరా పదార్థములు తక్కినను బాధ లేకుండెను. దేహము చల్లగా నుండుచుండెను. యోగాభ్యాస కాలమునందలి దేహతాపము నార్పి చల్లదనమును గలిగించునది గాన దీనికి "యోగచూర్ణము" అని పేరిడితిని. అత్యధికపోషక పదార్థములను అతిస్వల్ప ప్రమాణములో ఇమిడ్చిన ఒక ఆహారవిశేషము. ఇది మందు గాదు. మంచి జీర్ణశక్తిగలవారు వాల్గురోజులు పూటకు ఆరతులును చొప్పున నాలుగు తులములు దినిని పుచ్చుకొనునో ఆకలి మందగించిపోవును. దీనినిబట్టియే దీని పోషకత్వమును తెలుసుకొనవచ్చును. పప్పు, పెరుగు, సెయ్యి, గడ్డకూరలు, పాయసము, హల్వా, లడ్డు, మైసూరుపాకు, జిలేబి, మినపసున్ని వగైరాలను విశేషముగా వాడినచో గురుత్వము చేయుటలేదా? ఈ యోగచూర్ణము సేవించుటచే అత్యుష్ణమువల్ల కలిగిన ఆతిర్ణము, మలబద్ధకము, గుండె బలహీనత, వగైరాలు నయమగును. అతిమూత్రము, మధుమేహము, మేహవాతము, (రక్తపుపోటు) శీఘ్రస్ఖలనము, నష్టనష్టము, గనేరియా, పుట్టుకారకము, కరుల బలహీనత, చిక్కిపోవుట, బురుతురక్తము జారీకాకుండుట, అధికముగా అగుట, ఋతుకాలపునొప్పి, తెలుపు, యెరుపు కుసుమవ్యాధి, మొదలగు స్త్రీవ్యాధులు నివర్తించును. సమస్త మేహవ్యాధులలోను, పిత్తవ్యాధులలోను అద్భుతముగా పనిచేయును. ఉష్ణత్వమునగలవారికి సంజీవి బలము, కాంతి, వీర్యవృద్ధి ఇత్యాదులు లభించును. 40 రోజులకు 10 తులముల డబ్బా రు. 2-8-0, పోస్టేజి 7 అణాలు.

సుప్రసిద్ధనటీమణి కొమ్మూరి పద్మావతీ దేవిగారు ఇట్లు వ్రాయుచున్నారు.

"మీ ఔషధంవల్ల మా కుటుంబానికి చాలా సుగుణాలు కలిగినై. ఇదివరకు వున్న జబ్బులు పోతూయి." —పద్మావతి.

గాలియీత సర్ రాధాకృష్ణన్ ప్రభృతులు కొనియాడిన గ్రంథరాజము. వెల రు. 1, పోస్టేజి 4 అణాలు.

మా మఠములో రోగనివృత్తికి, ఆరోగ్యాభివృద్ధికి, మోక్షసాధనకువలయు యోగశాస్త్ర పద్ధతులు ఉపదేశింపబడును.

శేషభట్టర్ వీరరాఘవాచార్యులు, యోగమఠము, ఇలింద్రవారిపేటి, బంగోలు.

"నేను మంచమెక్కితే ఉద్యమం గతి ఏమిటి?"

—(11)—

"శరీరదౌర్బల్యంతో అహింసాత్మకమైన యుద్ధమునకు సంబంధంలేదు"

గాంధిమహాత్ముని సమాధానం

అహమ్మదాబాదు, జులయి 19:—

"నేను జబ్బుపడి మంచమెక్కితే, నేను ప్రారంభింపనలంచిన అహింసాత్మక యుద్ధమును నే నెట్లు నడిపించగలను?" అని బ్రిటిషు బ్రాడ్‌కాస్టింగ్ రేడియోలో ప్రశ్నింపబడుచున్నదని ఒకరు నాకు తెలియజేసారు. అందుకు నేను ప్రత్యుత్తరమొసంగుచున్నాను అని గాంధిమహాత్ముడు హరిజన పత్రికలో నే ట్లిట్లు వ్రాసెను:—

"డాక్టరు లింకను నేను అటువంటిస్థితిలో ఉన్నానని నిర్ణయించలేదు. నేను కొంత అలసియున్నాను. అందువల్ల నన్ను 15 దినముల వరకు నల్లని ప్రదేశంలో విశ్రాంతి గైకొనవలసినదన్నారు. నేను విశ్రాంతి గైకొనుటకు విశ్వప్రయత్నం చేస్తున్నాను కాని ఒక్కొక్కప్పుడు నావిధ్యుక్తధర్మమునునిర్వర్తించుటకు గాని, ఒకవిధమైన ఆవేశంవల్లగాని నాకు విశ్రాంతి సాధ్యమగుటలేదు. కాని, ముఖ్యాంశమేమిటంటే, యుక్తాయుక్త విచక్షణశక్తి క్రమముగా ఉన్నంతకాలమూ, అహింసాత్మకమైన యుద్ధమును సాగించుటకు శరీరదౌర్బల్యం ఆటంకము కానేరదు. మన ఆత్మప్రబోధమంతయును భగవంతుని ద్వారా కలుగవలెను. అహింసాత్మక జీవితచర్యలో అటువంటి గట్టినమ్మకము ఉండవలెను. భగవంతుడే మనలను ప్రేరేపించి పనిచేయించుచున్నాడనే అప్రతిహత విశ్వాసముండితీరవలెను. అహింసాధర్మబద్ధుడైన వానికి అనారోగ్యంగాని, శరీరాయాసంగాని కలుగుచుండుట కూడా అతని ఆత్మబలములో ఉన్న ఒక లోపముగానే నేను భావించుచున్నాను. నేను చేయుచున్న సత్యాన్వేషణ పరిశోధనల వల్ల ఆ విషయమును గ్రహించితిని. నిర్మలమైన మనస్సు, నిర్మలమైన దేహము గలవానికే ఉంటుంది. ఈ విషయమును అహింసా సత్యతత్త్వావలంబులైన వారు ఆమోదిస్తారు. కాని, ఆ సూత్రము పరిపూర్ణులైనవారికే వర్తిస్తుంది. (నేను వాంఛించుచున్న ఆ పరిపూర్ణత్వము నా కింకను అందరానిదిగానే యున్నది.

సత్యాగ్రహం ప్రారంభించేది ఎప్పుడు?

తిలకువర్ధంతి అనంతరం

కరాచీ, జులై 18:—

వార్ధా తీర్మానమునుగూర్చి ప్రజలకు వివరించి చెప్పుటకై సింధురాష్ట్రంలో కరాచీ నగర జిల్లాకాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున బహిరంగసభ జరిగెను.

డా॥ చోయితరాం గిద్వానీగారు (రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ప్రెసిడెంటు) సిద్ధాగారు (సింధు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు) సభలో మాట్లాడిరి.

ఇతరరాజ్యాల స్వాతంత్ర్యమును అణచివేయుచున్న జపాను జర్మనీలయెడ కాంగ్రెసు అభిమానం వహించదనియు, కాంగ్రెసు మహాసభ ప్రజాస్వామ్య ధర్మములనే అభిమానించుచున్నదనియు సభలో చెప్పిరి.

కాంగ్రెసుసభవారిచే సాగింపబడనున్న సత్యాగ్రహోద్యమము లౌకికమాన్య ఫలకు మహాశయుని వర్ధంతి యనంతరము సాగింపబడుననియు, ఈ పర్యాయము సింధురాష్ట్రము యీ యుద్యమములో చేరకయుండబాలదనియు సభలో చెప్పిరి.

దక్షిణాఫ్రికా తీరమున బ్లాకవుటు

మరొక రేవులో

పోర్టుఎలిజబెతు, జూలై 17:—

దక్షిణాఫ్రికా తూర్పుతీరమున మరొక రేవుపట్టణములో అనగా పోర్టు ఎలిజబెతులో రాత్రివేళలందు వీధులలో దీపములు పూర్తిగా దీపము లార్పివేయబడవలెనని వుత్తరువు చేయబడెను. ఇదివరలో దర్బానులో మొదట బ్లాకవుటు ప్రారంభింపబడెను. పోర్టు ఎలిజబెతురేవుకు 450 మైళ్ళు వుత్తరంగా దర్బాను కలదు.

రష్యాయుద్ధంలో విషమపరిస్థితి

(1-వ పేజి తరువాయి)

స్థితిగతులు క్లిష్టముగా నున్నవని రెడ్‌స్టార్ పత్రిక వ్రాసెను.

వారోనెజ్ వద్ద రష్యావారి తిరుగుపోటు

లండన్, జూలై 18:—

గొప్ప కత్తెరపోటు గావించి, వరోనెజ్ నగరమును చుట్టుముట్టు ప్రయత్నమును జర్మనులు మూడు రోజుల క్రిందట ప్రారంభించి యుండిరి. ఈ ప్రయత్నము గత 24 గంటలలో కొంచెము గూడ నేరవేరలేదు. రష్యావారు తమ్ము చుట్టుముట్టుదురను భయములో ఉత్తరమున జర్మనులు చాల గ్రామములను వదలిపెట్టి వెళ్లిరి. దక్షిణమున రష్యావారు ఒక శత్రు డివిజనును ఏడించి, దానిని వెన్నంటి, డాన్ పశ్చిమ తీరమునకు మరల దాటిరి.

జర్మనులు ఆత్మరక్షణము గావించుకొనుచున్నారు

వరోనెజ్ ఉత్తరమున జర్మనులు ఆత్మరక్షణ కవచరచన యేర్పాటులు చేసికొనుచున్నారు. రోడ్లు, కందకములు త్రవ్వుకొనుచున్నారు. తమ టాంకులను అమర్చుకొనుచున్నారు ఇతర రంగముల నుండి, చాల దూరతట్టు నుండి జర్మనులు క్రొత్త సేనలు తెచ్చుచున్నారు. ఒక ప్రదేశములో 6 గంటల ఘోరయుద్ధము జరిగెను. ఈయుద్ధములో 2 జర్మను దళములు నామరూపములు లేకుండ బోయెను.

ఇరువైపులవారు ఘోరముగా పోరుచున్నారు

లండన్, జూలై 18:—

మాస్కోయందలి రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

వరోనెజ్ నగరప్రాంతములో యిరుపక్షములవారును ఘోరముగా పోరాడుచున్నారు. రష్యావారి వత్తిడివలన జర్మనులు తమ వంతెనలను విడువకుండ రక్షించుకొనుచున్నారు. డాన్ తూర్పుతీరమున తాము జయించిన దేశమును సర్వశక్తుల రక్షించుకొనుచున్నారు. ప్రతిగజమునకు యుద్ధము జరుగుచున్నది. ఒక్క భవనమునకు రాత్రియంతయు ఘోరసంగ్రామము జరిగెను. ఉదయసమయమున రష్యావారు భవనమునుయొక్క మొదటి అంతస్థు ప్రవేశించిరి. తక్కిన రెండు అంతస్థులకొరకు యింకా వాల్గుగంటలు యుద్ధము జరిగెను. అపుడు జర్మనులందరు హతులై భవనము రష్యావారి వశమయ్యెను.

డాన్ తూర్పుతీరమున రెండు జనావాసములవద్ద జరిగినయుద్ధములో 75-వ జర్మన్ ఇన్‌ఫెంట్రీ డివిజను తాలూకు రెండుదళములు పూర్తిగా నాశమయ్యెను. 220 వ జర్మన్ ఇన్‌ఫెంట్రీడివిజను నదివైపుకు నెట్టివేయబడెను, ఈదళములోనివారు దాదాపు పందరు నాశమైరి. ఒక సోవియటుదళము రాత్రి సమయము సవదిదాటి పశ్చిమతీరమున బాహాబాహి పోరాటము ప్రారంభించెను. సోవియటుసైనికులు జర్మనులను పట్టుకొని డాన్ నదిలో వేయగా వారు మునిగిపోయిరి. చాలగంటలుజరిగిన పోరాటములో జర్మనులకు దాదాపు ఒకదళము నష్టమయ్యెను. జర్మనులు త్వరత్వరగా కందకములు త్రవ్వుకొనుచున్నారు. తమ స్థావరములను బలపరుచుకొనుచున్నారు. జర్మనులు బలీయమగరక్షణశ్రేణులను నిర్మించుకొనకుండచేయుటకు సోవియటుసైన్యము లోపలికి తెరిపి లేకుండముందుకు వెళ్లుచున్నారు

జర్మనుల పురోగమనం మందగించినది

అనలిస్టు ఈ క్రిందివిధముగా వ్రాయుచున్నాడు:—

వరోనెజ్ ప్రాంతమున జనరల్ వాన్ బక్ ఘోరోగమనము తాత్కాలికముగా మందగించినది. నగరముపై తిరిగిపోటు చేయుటకు జర్మనులు తమ సేనలను పునర్నిర్మించుకొనుట చేత వారి పురోగమనము మందగించినట్లు కనబడుచున్నది. రష్యావారి ప్రతిఘటనము హెచ్చినందువలన జర్మను పురోగమనము మందగించినట్లు కనబడుటలేదు. శత్రువుల జనసంఖ్య హెచ్చుగా నున్నదని మాటి మాటికి రష్యా అధికారులు తమ ప్రకటనలలో చెప్పుచుండుటచేత, మైదాన ప్రదేశమునందు రష్యావారు జెనుకకు వెళ్లిపోవుచు, జర్మనులు త్వరత్వరగా ముందుకు రాకుండ అడ్డగించుచున్నారనియు, తమకు అనుకూలములకు ప్రదేశములలో రష్యావారు తమ సేనలను పునర్నిర్మించుకొనుచున్నారనియు తలపవచ్చును.

సోవియటు అర్ధరాత్రి ప్రకటన

మాస్కో, జులయి 19:—

శనివారము అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారు లీక్రింది విధముగా ప్రకటించిరి:—

జులై 18 తేదినమున సైనికులు వరోనెజ్ ప్రాంతమునను, శత్రువుతో పోరాటం సాగించి రి. ఇతరరంగములలో యెక్కువ మార్పులు లేవు. బాల్టిక్ సముద్రములో 8 వేల టన్నుల జర్మను రవాణాజాహజ మొకటి మునిబడెను.

ఎక్కువదేశము జర్మనుల వశమైనది

రూటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నారు:—

డాన్ యుద్ధము ఆదివారములో పడినది. ఈ రెండు వారములలోను జర్మనులు చాల దేశము నాక్రమించుకొనిరి. యింకను ఆక్రమించుకొనుచుసేయున్నారు. రష్యావారు జెనుకకు తగ్గుచు తమ జెనుక పార్శ్వమును రక్షించుకొనుటకు పోరాడుచున్నారు. సాధ్యమైనంతమంది జర్మనులనుచంపి, ఒక పద్ధతి ప్రకారము జెనుకకు తగ్గుట వారి ఉద్దేశ్యమై యున్నది. జర్మనుల సంఖ్య రష్యావారిసంఖ్యకంటె ఎక్కువగా నున్నది. పిట్టలరు చాల వేగిరపాటుతో రష్యా దక్షిణ భాగము నందలి తన సేనలను ముందుకు నడిపించుచున్నాడు. స్థితిగతులు యింకను ఉపద్రవకరముగానే యున్నవి. ఇప్పటికంటె ఘోరదాడులను రష్యావా రెదుర్కొనవలసి యుండును. జర్మనులు ముందుకు వచ్చుటవలనను, మాస్కో రాస్టాఫ్ రైల్వేను వశపరుచుకొనుటవలనను యేర్పడియుండిన ఉపద్రవము తగ్గలేదు. కాని ఈ ఉపద్రవములన్నిటిని యెదుర్కొని, జర్మనులనోడింపగలమను విశ్వాసము రష్యాలో వ్యాపించియున్నది. పూర్వము కంటె యిపుడు జర్మనుసేన బలహీనముగా నున్నదనియు, రష్యాసేనలు బలపడినవనియు పత్రికలు వ్రాయుచు విజయమునందు నమ్మకము నెలిబుచ్చుచున్నవి.

మిల్లరోవో దక్షిణరంగము

మాస్కో, జులై 18:—

మిల్లరోవోదక్షిణమున మనసేనలు బలీయమగు శత్రుదాడులను మరలించుచున్నవి. ఒకరంగములో ఒకరోజున మనసేనలు 18 టాంకులను వెడగొట్టిరి. ఒక 'యూనిట్' లోని సైనికులు 5 టాంకులను 2 కవచితశకటములను తునలు చెట్టిరి. ఈ యుద్ధములో 1200 నాజీలు నష్టపడిరి. పారిపోవుచున్న శత్రువు వెనుక భాగమున సోవియటు ఆశ్వికదళము చాల సాహసముతో దాడిగావించెను. ఒక జర్మను దళములో కొంతభాగమును ఆశ్వికులు నాశము గావించిరి.

బ్రియన్స్క్ రంగము

మాస్కో, జులై 18:—

నేటి ఉదయము మాస్కో రేడియో ఇట్లు చెప్పెను:—

మాస్కో నైఋతి నున్న బ్రియన్స్క్ రంగములో చాల ప్రాముఖ్యము వహించు నొక మిట్టను రష్యా సైనికు లాక్రమించిరి. తిరుగుదాడి చేయుటకు జర్మనులు ప్రయత్నించిరి గాని, మరఫిరంగులు కాలి రష్యావారి ప్రయత్నమును భగ్నముగావించిరి. బాహాబహిపోరాటములో దాదాపు 100 జర్మనులు చచ్చిపోయిరి.

జర్మనులు త్వరత్వరగా మరలిపోయిరి

బ్రియన్స్క్ రంగమునందలి ఒక ప్రదేశములో జర్మనులు చాల నష్టపడినమీదట మన రక్షణశ్రేణులను భేదింపగలిగిరి. కాని పార్శ్వమునుండి మనవారు బలీయముగదాడి గావింపగా శత్రువు మరల త్వరత్వరగా వెనకకు బోయెను. అని రెడ్‌స్టార్ పత్రిక వ్రాయుచున్నది.

రజేవ్ నైఋతిని జర్మనుల నష్టములు

మాస్కో రేడియో ఈ క్రింది విధముగా ప్రకటించెను:—

మాస్కోతూర్పున నున్న రజేవ్ నైఋతిని జర్మనులకు విపరీతనష్టము కలిగెను. భూమిమీద నెక్కడ జూచినను జర్మను టాంకులు గుట్టలుగుట్టలుగా పడియున్నవి. ఈ ప్రాంతమున రష్యావారు జర్మనుల నొక కొండదుర్గమునుండి లేవగొట్టిరి. యిచ్చట జర్మనులు చాల టాంకులను సమావేశపరిచి యుండిరి.

జర్మను బాంబరు నల్లసముద్రంలో పడుట

నలుగురు వైమానికులు నిర్బంధమున నుంచబడిరి

అంకారా, జూలై 18:—

ఒక రెండు ఇంజనుల జర్మను బాంబరు టర్కీవారిదైన త్రెబిజాండు ప్రాంతమున నల్లసముద్రంలో పడినది. అందులోని నలుగురు వైమానికులు నిర్బంధమున నుంచబడిరి.

ఇటీవల త్రెబిజాండు ప్రాంతమున పడిన జర్మను విమానాలలో ఇది రెండవది. త్రెబిజాండుకు వాయవ్యమున 130 మైళ్ల దూరమున నల్లసముద్రములో సోవియటువారి పెట్రోలు రవాణాజాహజము అయిన బాటూంపైన పరిశీలనయాత్రలను జర్మనులు జరుపుచున్నారని సూచింపబడుచున్నది.

లండన్, జూలై 18:—

ఫ్లైట్లరుప్రభువు, సోమవారంనాడు ఇంగ్లండునుండి వైరోచేరిరి. వారిక్కడ కొన్ని రోజులు బ్రిటిషు రాయబారి అతిథిగా నుంటారు.

ఆంధ్రరాష్ట్రము - సర్ విజయానేవ

గాంధిమహాత్ముని ప్రశంస

జులై 12-వ తేదీ హరిజన్‌లో గాంధీ మహాత్ముడు ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకును పాకిస్థాన్‌కును సామ్య మెట్టిదియును లేదని వ్రాసినభాగమును ప్రచురించియుంటిమి. ఆ సందర్భమున మహాత్మునకు బంపిన ప్రశ్న, యీక్రింది విధముగ నున్నది:

ప్ర:—"మీరు, ఉద్దేశపూర్వకముగా కాకుండానే, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గురించి మీకును సర్ విజయగారు వ్రాసినలేఖలో నొక భాగమునకై పరిహాసము జేసి ఆంధ్రదేశములో సర్ విజయ ఆనంద్ గారికి గల ప్రజాభిమానమునకు భంగము గలుగజేసిరి; అట్లయిన ఆంధ్రదేశములో కొందరు, మీరు ఆంధ్రరాష్ట్రనిర్మాణమును పాకిస్థాన్‌ను ఒకేవిధముగ భావించుచున్నారనుకొనుచున్నారు, యేమనెదరు?

ఉ॥ సర్ విజయ వ్రాసినలేఖపై పరిహాసము జేసితి మని మీరు వ్రాసినది నిజమే. నేను వారి విషయములో ఆమాత్రము స్వతంత్రించి వ్రాయగలను. కాని అంతమాత్రమున ఆయనకేవిధముగా గాని అప్రతిష్ఠ కలగజేయవలె నని నామనస్సులో ఏకోశాన లేదు. నేను వ్రాసిన దానిలో దెల్పిన అభిప్రాయములు ఆయనకు లేనిపోని సమాచారములు దెల్పినవారి నుద్దేశించినవి. ఆయన వ్రాసిన ఉత్తరములో గూడా తన కెవరో దెల్పిన అంశములనే తెలియజేసెను. సామాన్యముగా మనమంతాగూడా మనకు యెవరో చెప్పిన మాటలను బట్టి పొరబడుతుంటాము. ప్రజాహితోద్యమములందు పనిజేయు జనసామాన్యదారులు బహు కొద్దిమంది ఉంటారు. వారిలో సర్ విజయగారొకరు. ఆంధ్రులు నేను సర్ విజయగారికి వ్రాసిన లేఖకు అపార్థములు కల్పించి వారు ఆంధ్రదేశమునకు సేవజేయుట కవకాశము లేకుండ జేయుటకై అన్యాయము జేసినవా రయ్యెదరు."

రెండవప్రశ్న విషయములో పాకిస్థాన్‌ను ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకును యేమాత్రమును సామ్యము లేదు.

ఆంధ్రమహాసభ

స్థాయిసంఘ సమావేశము

ప్రధానకార్యదర్శి శ్రీ తేకుమల్ల రామచంద్రరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈనెల 25 వ తేది పగలు 1 గంటకు ఆంధ్రమహాసభ (పాత) స్థాయిసంఘసభ్యుల సమావేశము గంజాంజిల్లా బరంపురంలో ఆంధ్రభాషాభివర్ధనీ గ్రంథాలయ భవనమున జరుగును. కనుక, స్థాయిసంఘసభ్యు లెల్లరు తప్పక రా బ్రార్థితులు.

విషయములు:—లోగడ కార్యవర్గసభల తీర్మానములు, ఇంతవరకు జరిగినపని, రాష్ట్రీ తరాంధ్రుల విషయము, ఆంధ్రకాంగ్రెసుల విషయము, ఇతర విషయములు.

శ్రీ ఆచంట సూర్యనారాయణమూర్తిగారు

—(*)—

భారతసేవక సంఘసభ్యత్వము

నిడదవోలు, జులై 17:—

మద్రాసుహైకోర్టులో పనిచేయుచుండిన శ్రీ ఆచంట సూర్యనారాయణమూర్తి బి.ఏ., బి. యల్. గారిని భారతసేవకసంఘమునందు (సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ) ప్రాబేషనరుగా జేర్చుకొనిరి. ఈవిధముగా నొక సంవత్సరము శిక్షణమైపిదప సభ్యునిగా జేర్చుకొందురు. వీరిపుడు పశ్చిమగోదావరి జిల్లాలో యీమధ్య మద్రాసు ప్రభుత్వము వారు ప్రారంభించిన లాండు కాలనైజేషను స్కీము యేవిధముగా పనిచేయుచున్నదో పరిశీలించి నివేదించుటకు యిక్కడకు వచ్చియుండిరి. (ఇ. వి.)

గాంధి నూతనోద్యమము

సి. ఆర్. గాంధికి తెలియజేయుట

మదరాసు, జులై 18:—

గాంధిగారి సత్యాగ్రహోద్యమంగూర్చి అభిప్రాయమడుగగ, యీ విషయం యిపుడు బహిరంగంగా నర్చించుట తన కిష్టంలేదనియు, తన అభిప్రాయమును మహాత్మాగాంధిగారికి తెలుపుచున్నాననియు రాజాగోపాలాచారిగారు తెలిపిరి. (యు. ప్రె)

మదరాసు యూనివర్సిటీ ఎం. బి. బి. ఎస్. ఆఖరుపరీక్షకు హాజరగు విద్యార్థులు, మిలిటరీ సర్వీసులో చేరదలచినవారు పరీక్షలు త్వరగ జరగాలని కోరినందున అట్టివారికి అక్టోబరులో పరీక్షను అధికారులు ఏర్పాటు చేసిరి. అందు విఫలులైన, తిరిగి డిసెంబరులో హాజరు కావచ్చు.

మితవాదసభ

శాసనోల్లంఘనానికి ఇది సమయం కాదనుట

అలహాబాదు, జూలై 18:—

సం॥ రాష్ట్రీయవిజలు సంఘంవారు, నిన్న డా॥ హృదయనాథ కుంజ్రూ గారి అధ్యక్షతను సమావేశమయి, యీ దిగువతీర్మానం ఏకగ్రీవంగా తీర్మానించెను.

"ఇండియా స్వాతంత్ర్యంగూర్చి బ్రిటిషు పార్లమెంటు చాల విసుగెత్తించి దేశీయులను నిరాశోద్రేకములకు పురికొల్పుచున్నను, ప్రస్తుత పరిస్థితులలో దుష్టి శాసనోల్లంఘనము ఉచితంకాదు"

వైస్రాయి సంఘంలో ఎక్కువమందిని చేర్చుకొనుటగూర్చి తీర్మానించుచు, సంఘంలో భారతీయులను ఎక్కువమంది చేర్చినా, నిజమైన అధికారం బ్రిటిషుసభ్యులచేతులలోనే వుంచిరనియు, భారతీయులను నమ్మి అధికారం యిస్తేగాని, యుద్ధానికి మనస్ఫూర్తిగ సహాయం లభించుట కష్టమనియు తెలుపబడెను. అ. ప్రె.

జవహర్‌లాల్ ఉపన్యాసము

(1-వ పేజి తరువాయి)

మును ప్రజాస్వామ్యమును కోరుచున్నది ఈ ధర్మమార్గమునే అనుసరించినదై ప్రజాస్వామ్య ప్రభుత్వముగా స్పెయిను లోను చైనాలోను ఇతర శత్రుపీడిత రాజ్యాలలోను పర్లిల్లవలెనని భారతీయులు కోరుచుండిరి.

రష్యా అత్యంతప్రబలము కాకుండా, రష్యాను జర్మనీ నొక్కివేయగలదనే ఆశతోను, అమెరికా అత్యంతప్రబలము కాకుండా జపాను నొక్కివేయుచుండగలదనే ఆశతోను, జపానువారి కోరికలను జర్మనుల కోరికలను బ్రిటిష్ వారు చాలకాలము ఆలించి లాలించి మన్నించుచూ, వారి ఆటసాగునట్లు అవకాశము లొసంగిరి. బ్రిటిషువారి ధోరణిని కాంగ్రెసుసభవారు మొదటి నుండియు ఖండించుచునే యుండిరి. అట్టి ధోరణిని బ్రిటిష్‌వా రవలంబించినందుకు ప్రతిఫలమును వారిప్పుడనుభవించుచున్నారు. బ్రిటిష్‌వారు సకాలంలోనే వివేకముతో ప్రవర్తించియుండిన యెడల, అనేక అరిష్టములు రాకుండా తొలగియుండెడివి. వారు కాంగ్రెసు సభవారి కోరికల నీడేర్చియుండినయెడల, మనదేశము ఈ యుద్ధములో విజయము లభించుటకు అత్యద్భుతముగా పనిచేసి యుండేది.

మనదేశము మిప్పుడు చాలా క్లిష్టావస్థలో నున్నది. మనకు జపానువారు అక్కరలేదు. వారితో పోరాడి వారిని ఓడించవలెను. కాని, బ్రిటిషు నిరంకుశాధికారమునకు మనము లోబడి యుండుటవల్లను, బ్రిటిషువారి తంత్రములన్నియు భిన్నముగా నుండుటవల్లను మనము స్వతంత్రించి ఏమిచేయుటకు వీలులేకుండా ఉన్నది. మనము వారిచేతులలోని పనిముట్లుగా నుండుటవల్ల, సరియైన సమరోత్సాహము మనదేశములో కలుగుటకు వీలులేదు.

ఈసభకు పూర్వము, రాష్ట్రీయ మహిళా శిక్షణశిబిరమును, నెహ్రూగారు ప్రారంభించుచూ ఉపన్యసించిరి. స్త్రీలుకూడా దేశస్వాతంత్ర్యోద్యమములో చేరవలెనని ప్రయత్నించిరి.

అ. భా. కాం. కమిటీ కర్తవ్యంనిర్ధారణచేస్తుంది

పంతుగారి హెచ్చరిక

ఝాన్సీ, జూలై 17:—

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులు కర్తవ్యం నిర్ణయం కావలసి యున్నది. ఆ మీటింగు అయిన తర్వాత, ఆ మీటింగులో సత్యాగ్రహం సాగింపబడవలెనని తీర్మానించిన తర్వాత ఇంకా బ్రిటిషువారి ధోరణి యేవిధంగా మారునో చూచుటకు మరికొంత కాలం వేచియుండ నక్కరలేదు. అ. భా. కాం. కమిటీ సభ జరిగిన పిమ్మట వీలైనంత త్వరలోనే సత్యాగ్రహోద్యమం సాగింపబడును.

ఉద్యమం ఏరీతిగా ఉపక్రమింపబడును? అని ప్రశ్నింపగా, ఆవిధానమంతయు గాంధీ మహాత్ముని నిర్ణయంప్రకారమే జరుగుననియు దౌర్జన్యరహితమైన ప్రతి వ్యవహార పద్ధతియును అవలంబింప, బడుననియు, 1921 సం॥లో మనకు కలిగిన అనుభవజ్ఞానమంతయు ఉపయోగింపబడుననియు పంతుగారు బదులు చెప్పిరి.

అయితే, గాంధీజీ ప్రాయోపవేశం చేయునా?

గాంధీజీ యీ పర్యాయంకూడా ఉద్యమముయొక్క యావత్తు జవాబుదారీనితానే వహించి ఏదైనా ఉపవాసదీక్షలుకూడా అవలంబించి ప్రాయోపవేశంచేయుట సంభవించునా? అని ప్రశ్నింపగా పంతుగారిట్లనిరి:—గాంధీజీ ఏమిచేసినా చేయవచ్చునుకాని ఈసత్యాగ్రహం సాగింపబడే సత్యాగ్రహం ప్రత్యేకంగా కొందరువ్యక్తులు మాత్రమే చెయ్యరు. జనసామాన్యం సమష్టి సత్యాగ్రహం చేయును.

వార్ధా తీర్మానమును ఆమోదించుటకు కాంగ్రెసు బహిరంగ సమావేశము జరుగునా అని ప్రశ్నించగా అట్టిది జరుగదని పంతుగారు చెప్పిరి.

గాంధీజీ చల్లనిప్రదేశానికి విశ్రాంతికై వెళ్లిపోవుచున్నారా? అని ప్రశ్నింపగా, లేదు. ఆయన దేహారోగ్యం ఇప్పుడు బాగుపడినదని పంతుగారు చెప్పిరి.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

ముద్దువచ్చు క్షౌరములకు
కేరళ షేవింగ్ స్టిక్



ఆరోగ్యమే మహాభాగ్యము! బ్లడ్-విటా

ఎల్లరకు అమోఘమైన టానిక్
అన్ని ఋతువులలోను దానిని సేవించవచ్చును.
గవర్నమెంటు లేబొరేటరీలో శాస్త్రీయపరీక్షా పరిశీలింపబడినది.

అధ్యక్షుడు మహదేవ్ రాయనారి
మెడికల్ రీసెర్చి లేబొరేటరీ
ఖ-23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.
వెలలు:—
8 కాం బుడ్డి రు. 1/8
16 కాం బుడ్డి రు. 2/12

తమాషా—ఖులాసా!

❋ భావసంచారి ❋

మర్యాదచెయ్యడం అనేది సామాన్యంగా అవ్యాజ కరుణాకటాక్షంగా ఎవ్వరూ చెయ్యరు. ఏ ఆసామిని మర్యాదచేస్తామో సదరు ఆసామి మన విషయంలో కొంత మొగమాటం కలిగిఉంటాడనేఅభిప్రాయంతో చేస్తాము. గొప్పవాడనినీ, సమర్థుడనినీ, అక్కరకు వచ్చేవాడనినీ ఎప్పుడైనా అతని వల్ల మన కేదైనా పని జరుగవలసిఉంటే జరుగుతుందనే ఆశతో మర్యాదచేస్తాము. అతనితో మనకు పనిఉండదనితోస్తే అంతగా శ్రమపడి అతనిని ఎక్కువగా మర్యాద చెయ్యం ఈకాలంలో అమలువందున్న లోకమర్యాద అంతరార్థ మిది. ఒకొక్కప్పుడు మనకే కాదు, మనవాళ్లకుకూడా అతడు అక్కరకు రావలసినవాడని తోచినప్పుడే అతడు పెద్దమనిషిఅయినా, చిన్నమనిషి అయినా, శ్రద్ధగా లోపంలేకుండా మర్యాదలు చేస్తూవుంటాము. అమ్మాయిని ప్రేమాదరణలతో చూడవలెననే ఆశతోనే అల్లుడికి సమస్త మర్యాదలూ చేయడం విధాయకంగా లోక పరిపాటి అయింది. అందాకా ఎందుకు? పెద్దన్నగారు వ్రాసిన మనుచరిత్ర చూడండి. హిమాలయ పర్వత ప్రాంతాలలో ప్రవరుడు త్రోవతప్పి వరూధిని అనే ఒక గంధర్వాంగన యొక్క ఉద్యానవనమునకు వెళ్లాడు. ఆ ప్రవరుణ్ణి ఆవిడ ఎంతో మర్యాద చేసింది "మాయింటి విందనైతివి" అన్నది. ఇక్కడ ఉండి నా అతిథిసత్కారమును, నా చేనొసంగబడు స్వప్నవనతాంబూలాదిసపర్యలను స్వీకరించి నన్నానందింపజేయ వేడుచున్నాను అని శుభాహ్వాన పత్రిక సమర్పించింది. "ఉండడానికిపీటలేదు. ఇంటికి త్వరగా వెళ్లాలి"అని ఆబ్రాహ్మడు తొందరపడ్డాడు. ఆయనవూరు అక్కడికొప్పదం- "మా వూరువెళ్లి త్వరగా చేరుకోవాలి" అన్నాడు. "ఏమిటాతొందర? ఈ పూట కిక్కడ ఉండి వెళ్లవచ్చు గదా లేదు"అంది "ఎక్కడియూళ్లు? కాల్నిలువకింటికిపోయెదనంచు బల్కెదీవక్కటన్" అని పిచాట్లు కూడా పెట్టింది. ఇక్కడ అనేక దివ్యమైన పువ్వులు, పండ్లు, చంద్రకాంతశిలా వేదికలు మొదలైన సమస్త భాగ్య భోగ్యములూ ఉన్నాయి. ఇక్కడ హాయిగా ఉండవచ్చు మీరు. ఇక్కడ యీ తోటలలో దోమలుకూడా ఏమీ లేవు. హాయిగా నిద్రపట్టుతుంది. తుమ్మెదలు ఝుంకారంచేస్తూవుంటాయి నేరు పీణె యిస్తూ ఉంటాయి. హాయిగా పండ్లు ఫలాలు హల్వాలుకూడా ఆరగించి మర్చత్తులు తాగవచ్చు. సమస్తభోగములు "కల విందు; భోగపరుపవైరమింపుమనునుగూడి యారుదినంబు" అని ఆఖరుకు అసలుకోరిక బయటపెట్టింది తనకు ఇంత మర్యాద ఆవిడ ఎందుకు చేసిందో అతనికి అప్పుడు బోధపడింది. "నాకు ఇవన్నీ ఆనందం కలుగజేసేవి కావు అని తనతత్వం స్పష్టంగా మనవిచేసాడు. నాకు దర్భలు అన్నులవైరాగ్యప్రీతికరములుగాని, యిటువంటివికావు" అన్నాడు. నాకు "అరణుల్ దర్భలనన్నులున్ బ్రియములైనట్లన్నముల్ గావు ఒడల్ తిరమే- చెప్పకుమిట్టితెచ్చు సుఖముల్ మీసాలపైతేనియల్" అని సమిధ విరిచినట్లుగా జవాబుచెప్పాడు. "ఓయబ్బో! యిటువంటి నిష్ఠపరులను చాలామందిని ఎరుగుదునులే. "వారికంటెను మీమహత్వంబు ఘనమె? పవనపర్గాంబుభక్షులై పవసి ఇనుపకచ్చడాల్ కట్టుకొని తిరుగు మునిసుచ్చలెల్ల తామరసనేత్రలిండ్లు బందాలు గాదె?" అని జవాబుచెప్పి, ఆ తామరసనేత్ర తన కోరిక మరింత బయటపెట్టింది. పురుషుణ్ణి తమవెంటబడి తిరిగే బానిసలాగున చేసి బంధించి ఉంచుకొనగల శక్తి తామరసనేత్రలకు ఉన్నదనిన్నీ, తాను కోరేదికూడా అదేననిన్నీ మనసులో ఉన్న కోరిక నోటి వెంట జారిపడ్డప్పటికి గెల్చింది. అందుకనే ప్రవరుడు, "నాకు నీమర్యాదలూ వద్దు. నీ పలహారాలూవద్దు" అన్నాడు. "నీ మర్యాదలు నేను పొందినకొలదీ, నీకు నేను బానిసనుకాకతప్పదు" అని మనస్సులో అనుకొని, పైకిమర్యాదగా "పని ఉంది. తొందరగా వెళ్లిపోవాలి"అన్నాడు. ప్రవరుడుమాత్రం యీపాటిభాగ్యభోగ్యాలు తన స్వగృహంలో లేనివాడా? అనుకొని "మాన్యక్షేత్రముల్ పెక్కు చందాలన్ బండు; నొప్పుడును తిరుగ దంటన్ బాడియుబంటయున్" అతనియింట్లో అతడుమాత్రం అతిథులకు ఎందరికి భోజనము పెట్టి సత్కరించి సంపించడంలేదు? "వలయుభోజ్యంబు లింట నవ్వారిగాగ". సమస్తభోజనపదార్థాలు సమృద్ధిగా యింట్లోవున్నాయి. ప్రవరుని భార్య, "వండి వలయదు వేవుగ వచ్చిలేని, నన్నిపూర్ణకు నుద్దియా నతినిగృహిణి!" ఆవిడపేరు ఏమిటో తెలియలేదు. కాని అన్నపూర్ణాదేవితో సమానమైన అటువంటి యిల్లాలుకు చేతులు జోడించి నమస్కరించవలసిందే. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, ప్రవరుడు తనయింట్లో అతిథులకుచేసే అతిథిసత్కారములవల్ల సదరు అతిథులను ఆయన తన బానిసలుగా చేసిఉంచుకోవడం లేదు. కాని, పరూధిని చేయదలంచిన అతిథి మర్యాద మాత్రం భిన్నతత్వంలో ఉన్నది. ఈ సంగతి చాలామంది గ్రహించలేరు. నిజమైన మర్యాద యేదో, బండిఖానానంటి మర్యాద ఏదో గ్రహించలేరు.

ఒక చిన్నవిషయం చూడండి. మా చిత్రివాడలో బంగారు నాయుడుగారనే, పెద్ద ఆసామీఉన్నాడు. ఆయనకు రెండు మూడు లక్షలున్నాయంటారు. కాని మొత్తంమీద లక్షాధికారి. ఇంగ్లీషు చదివినవాడుకాడు. లోక వ్యవహారజ్ఞానంకూడా అంతగా ఉన్నవాడు కాడు. ఆయనకు సుర్రంసరదా ఎక్కువ-మంచి అగ్నిష్వంటి సుర్రం ఒకటికొని, దాని నొక మంచిరంగుల జట్కాబండికి కట్టి అతివేగంగా సవారి చేస్తూ ఉంటాడు. మొన్న నొకరోజున అది అతివేగంగా పోతూఉంటే, సరయ్యనాయుడుగారి కోడిపెట్ట బండికిందపడి నచ్చిపోయింది. సరయ్యగారికి బంగారునాయుడుగారికి అదివరకు విరోధాలు కొన్ని ఉన్నాయి. సరయ్యనాయుడుగారి కొడుకు పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు. అందుకని బంగారు నాయుడుగారు మితిమీరిన వంపేగంగా రోడ్డుమీద సుర్రపుబండీతోలినందుకు ఆయనమీద మేజస్ట్రేటు కోర్టులో సరయ్యగారి క్రిమినలుచార్జీ దాఖలు చేసాడు. మేజస్ట్రేటు గారుమంచివాడే-కోర్టులో బంగారునాయుడుగారికి కుర్చీ యిచ్చి చాలా మర్యాదచేసాడు. తనసుర్రం గంటకు 20 మైళ్ళ వేగంలోకూడా పోగలదనిన్నీ, తనకు జరూరుపని ఉంటటం చేత ఆనాడు అంతవేగంగా బండీ తోనిచ్చానన్నీ బంగారు నాయుడుగారు కోర్టులో సగర్వంగా చెప్పేశారు. అందువల్ల మేజస్ట్రేటుగారు కేసు కొట్టివేయడానికి వీలులేకపోయింది. పెద్ద ఆసామీ అనే కారణంచేత, "Till the Rising of the Court" (కోర్టువారు లేచేవరకు) మాత్రమే కోర్టులోనే ఖైదీగా ఉంచవలెనని సాయంకాలం 4 గంటలకు ఇంగ్లీషులో తీర్పు చెప్పారు. తీర్పు చెప్పి తర్వాత బంగారు నాయుడుగారి తన ప్లీడరును "ఇక వెళ్లిపోనా?" అని అడిగాడు ఆ ప్లీడరు ఏ సంగతీ బయటకు పొర్పలేక "మేజస్ట్రేటుగారు కూడా మీ బండిలోనే ఇంటికి వస్తారట. వారు లోగ్రుగుంచి లేచి వచ్చేవరకు ఇక్కడనే ఉండవలసినదని తమరిని కోరుకున్నారు. కనుక యీ కుర్చీమీదనే తమరిని కోర్టులో కూర్చోమన్నారు" అని సమాధానం చెప్పగానే, బంగారునాయుడుగారు ఉప్పొంగి పోయినాడు. "మేజస్ట్రేటుగారు సాహెబ్బులైనా చూడండి, ఎంతకూర్యాద! ఎంత మన్నన! వారు గొప్ప మర్యాద కుటుంబంలోనివారు గనుక, ఇంత మర్యాదనన్ను చేసారుగాని, ఇంకో మేజస్ట్రేటు అయితే ఇట్లా చేస్తారా? కనుక వారిమాట నేను తీసివేయడం ధర్మంకాదు. వారికచ్చేపని అయ్యేవరకు ఎక్కడికీ వెళ్లనులేండి"అని బంగారునాయుడుగారు సాయంత్రం 5 గంటలవరకు కూర్చున్నతర్వాత మేజస్ట్రేటుగారిని "మనబండిలో వస్తారా" అని నాయుడుగారు అడిగారు. ఆయన తనకాలికి నడకసాగకంగా గోలాకొంచెం వుండాలనిన్నీ, అందుచేత గచ్చేరికాగానే ఇంటికివడచి వెళ్తానన్నీ చెప్పి, "బండినిమాత్రంనిదానంగా పోనివ్వండి. సుర్రం శబ్దంలేకుండా మాచుకోండి" అని మేజస్ట్రేటుగారు సెలవుతీసికొని వెళ్లారు.

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

జూలైనెల 20 న తేదీ ముందలు 26 న తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవలసుగాన ప్రమాణములుగ నెంచరాదు.]

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

పట్టు ఉన్ని నిలచియుండును. బ్రోచి ధరలు కుజుడు రాశిచలనమువలనను, తులకు శుభపీడితుడగుట హెచ్చుటవలననూ క్రమేణా 22 నుండియూ 2½% మొ॥ 5 వరకు హెచ్చుకీలున్నది. ముగింపుధరలు 25 హెచ్చుగన 20 21 23 లలో మందకొడిగను ఇతర తేదీలలో నిలుకడగను యుండును.

బంగారు - వెండి

చలామణి 23 వరకు నిలచియుండి 24 నుండి కొంచెము హెచ్చును.

వాటాలు

చలామణి కొంత ప్రోత్సాహకరముగ యుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

చనురు ధాన్యములు, పొట్లుధాన్యములు (వరిగోదుమ) కొంచెము హెచ్చును. ఎట్ట ధాన్యములు ఎక్కువధర కలిగియుండును. తీపివస్తువులు కొంచెము తగ్గును. నుపాలా వస్తువులు నిలచియుండును.

వర్షము

ఆంధ్రరాష్ట్రమున పలుప్రదేశములందు వృష్టి కలుగును.

విశేషములు

రాజకీయ పరిస్థితులు ఉద్రేకపూరితముగ యుండును. ప్రజావిప్లవములు జరుగును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో మీఆరోగ్య ఆర్థికస్థితులు సామాన్యంగా యున్నా 24 తేదీనుండియూ అనవసర విచారానికి, ముఖ్యకార్యక్రమంలో శ్రమకూ గురియగుదురు. కుటుంబంలో స్వల్పఆరోగ్య భంగం, ఇరుగుపొరుగువారి వల్ల మనస్సుకు నొప్పికలిగేసూచన లున్నవి. స్పెక్యులేషన్ లాభించదు. 22 తర్వాత ప్రయాణంవద్దు.

22-25, యత్నలాభం. శుభవార్త. సంతోషం.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

ఈవారంలో మీకూ, మీగృహిణికీ కొంత ఆరోగ్యం తక్కువగానే యుండుంది ఇతరులమేలుకై పాటుపడుతారు. ఆర్థికస్థితి మేలుగా యుండుంది. వృత్తివ్యాపారాల్లో కొంత శ్రమకలిగినా ఉత్సాహంతో నెరవేరుస్తారు. బంధువులురావడంవల్ల కర్చుహెచ్చుతుంది. ప్రయాణంచేయాలని యనుకుంటారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీ లగ్నంలో గురుగ్రహబలం మీకు ముఖ్యరంగాలన్నిటిలో కూడా ప్రోత్సాహం కలిగిస్తుంది. నైపుణ్యంతో శత్రువ్యూహాన్ని భేదించగలుగుతారు. ఉదారబుద్ధి శత్రువునుకూడా మెప్పిస్తుంది. సాధారణ ప్రయత్నం కొనసాగుతుంది. ఇరుగుపొరుగునుఆకర్షించ కలుగుతారు. ప్రయాణయత్నం సాగదు. స్పెక్యులేషన్ లాభించదు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీపరిస్థితులు మీకే అబ్బురపాటు కలిగించే సూచనలున్నవి. ఆవనుకున్నది కాకపోవడం, కావలుకున్నది నెరవేరకపోవడం పరిస్థితులు ఈలా యుంటవి. బుద్ధికూడా తమాని కొరవిధంగా యుంటుంది. స్థానచలనం హెచ్చుగుంది. వృత్తివ్యాపారాల్లో ఉత్సాహం, పెట్టుబడి వ్యాపారంలో లాభవృద్ధి కలుగుతుంది. 22-24 లో నూతన యత్నం-లాభకరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

లగ్నాధిపతి సూర్యుడు, లగ్నంలో కూరుడు, అని ఏమీ భయంవద్దు. స్వల్ప అనారోగ్యానికి వీలున్నా వృత్తివ్యాపారాలకు ఉత్సాహంతో సాగించకలుగుతారు ప్రయాణంవల్ల శ్రమకలిగినా లాభిస్తుంది. చదువు బాగాసాగుతుంది. మిత్రుల వివాదాలు పరిష్కరించ కలుగుతారు. మనస్సును ఉద్రేకపరిచే పరిస్థితులు ఏర్పడవచ్చు. జీర్ణియుండండి. స్పెక్యులేషన్‌వద్దు.

కన్య

(ఉత్తర 2 3 4 పాదాలు హస్త, చిత్త 1 2 పాదాలు.)

ఈవారంలో వివిధ వ్యవహారాలను అనుకూలంగా పరిష్కరించ అవకాశాలు కలుగుతుంది. వృత్తివ్యాపారాలు ఉత్సాహంతో జరుపుకొనగలరు. ముఖ్యస్థితి అనుకూలం. ఆర్థికస్థితి కొంత మేలుగానే యుండుంది. పిత్రార్జిత పరిష్కారం, ప్రయాణం అనుకున్నట్లు సాగవు. స్పెక్యులేషన్‌వద్దు.

22 - అనారోగ్యం ఇర్కు. 24-ధైర్య ప్రకటన, శుభవర్తమానం.

తుల

(చిత్త, 3, 4 పాదాలు; స్వాతి; విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా 22 నుండి ముఖ్యరంగాలన్నిటిలోకూడా అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. మనస్సుకు, శరీరానికి ఒత్తిడికలిగించే యత్నాలు మానుకుంటే మేలు. అనారోగ్యానికి వీలుండదు. కుటుంబంలో అభిప్రాయభేదాలు ఏర్పడుతవి. మీ ఉద్దేశ్యానికి ఎవరూ అడ్డుతగలరు. ప్రయాణంవల్ల సౌఖ్యంకలుగుతుంది. మనస్సు నిలకడగాయుండదు.

22, 24 నూతనయత్నం. వ్యాపారలాభం. సంతోషం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీ కుటుంబ, ఆర్థిక, సాంఘికపరిస్థితులు క్రిందటివారం కన్నా ప్రోత్సాహకరంగానే యుంటవి. ఆరోగ్యం పుష్టికరంగా యుండును. చదువుస్థిరపరిచే యత్నం తలపెట్టవద్దు. సోదరులతో అభిప్రాయాలు సర్దుబాటు అవుతవి. ప్రయాణానికి 24, 25 తేదీలు బాగాయున్నవి. ఉద్యోగంలో అధికారులతో అభిప్రాయం కలుగుతుంది. స్పెక్యులేషన్‌లో 26 కొంత లాభకరం.

ధనుస్సు

[మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం]

ఈ వారంలో ముఖ్యరంగాలన్నిటిలో కూడా మీదే పయిచేయి. ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు బాగాయుంటవి. పెట్టుబడి వ్యాపారాల్లో మీ లక్ష్యం గురితప్పదు. ఉద్యోగంలో మీ పేర్పు పైవారిని ఆకర్షిస్తుంది. పలుమందిలో ఖ్యాతిని సంపాదిస్తారు. ప్రయాణం జరిగితే లాభకరం.

26-ప్రయాణంవల్ల లాభం, శుభవార్త, కార్యసిద్ధి.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1 2 పాదాలు)

ఈవారంలో పలురంగాల్లో మీరు కడు జాగరూకత, వహించవలసి యుంటుంది. మిత్రులమనుకునేవారు కూడా తప్పుదారిన్నీ లాగయత్నంచేస్తారు. గమనించియుండండి. మనస్సు నిలకడగా యుండదు. కాని యత్నంచేయ తలంపు కలుగుతుంది. దుష్వప్నాలకూ దుర్గూహాలకూ గురియవుతారు. స్పెక్యులేషన్ లాభకరం.

20 21 యత్నభంగం, ఖర్చుహెచ్చు.

కుంభం

(ధనిష్ఠ 3 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1 2 3 పాదములు)

ఉద్దేశం. కలిగిందంటే చాలు, ముందు వెనుకలు ఆలోచించకుండా కార్యరూపంలో యుంచదలచి చాలాసార్లు భంగపడుతారు. ఇది మీలోయుండేలోపం.

ఈవారంలో మీలో లోపాలను చర్చించుకొని యత్నకార్యానికి గడియపెడితే అన్నిరంగాల్లోకూడా మీదే పైచేయిగా యుంటుంది. ఇతరులనొప్పికి నీర్వహేగు నూతన యత్నానికి 21, 23, 25 అనుకూలం.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈవారపు గ్రహబలం మీలో చాలామందికి అనుకూలం. ప్రయాణం సంతోషం ఉద్యోగ వృత్తివ్యాపారాల్లో వృద్ధి కలిగేసూచన లున్నవి. ఆరోగ్యం తృప్తికరంగా కాదు. భాగ్యకు ఆరోగ్యం బాగాఉంటుంది పిల్లలకు కుటుంబులు లేచేసూచన లున్నవి నూతన యత్నానికి ముఖ్యకార్య ముంపుకూ 20, 23, 26 తేదీలు అనుకూలం.

గ్రంథస్వీకారం

ఈ క్రింది పుస్తకాలు మా కార్యాలయం చేరినవి.

గోవింద రామాయణము

(ఉత్తర రామచరిత్రము)

గ్రంథకర్త:—శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులు, ఎమ్. ఎల్. సి. వెల రు 2/-

హైద్రాబాదు - అనా గ్రంథమాల ప్రచురణలు.—

అనువంశికము-వాహకులు

గ్రంథకర్త:- శ్రీ రంగదాసు.

బమ్మెర పోతన

గ్రంథకర్త: కవితా విశారదు పంతము ఆంజనేయశర్మ ఇ. టి. పి.

సత్య సామ్రాజ్యం (కథ)

గ్రంథకర్త: తోట్లప్రగడ ప్రకాశరావుగారు. వెల 8 అణాలు.

గర్వభంగం (కథల సంపుటి)

గ్రంథకర్త:- గుడికొండ హనుమంతరావు. వెల 0-6-0.

గౌరికోసం (కథలు)

గ్రంథకర్త:- శ్రీ సామంతుల వెంకట రామమూర్తి ఇ. ఏ ఎల్. టి. వెల 0-6-0.

ఫేట్ ఆఫ్ ఇండియా

(Fate of India)

కర్త: ప్రొఫెసర్ పాకాలాగారు

వెల రు. 2.

హిందూదేశ వర్తమాన భావిపరిస్థితులను చక్కగా శాస్త్రరీత్యా చర్చించారు ఆంగ్లమున సులభశైలిలో పుస్తకము వ్రాయబడినది. జ్యోతిషశాస్త్ర జ్ఞానావశ్యకత, శాస్త్రమును అర్థము చేసికొనవలసినవిధము, దేశ, మానవతత్వము, కలియుగ మహాత్మ్యము, భవిష్యలక్షణములను ఋషివాక్యానుసారముగ వివరించారు. శాస్త్రపరిచయము లేనివారికికూడా అర్థమగునట్లు చేయయత్నం చేశారు. కాని, శాస్త్రపరిజ్ఞానము గలవారికి మాత్రమే గ్రాహ్యమగునట్లు తోచినది. దేశము, ప్రజ, గ్రహములు వీనికి గల సంబంధము చక్కగ వివరింపబడినవి. గ్రంథము సంక్షేపముగ నున్నను, ఈనాటి సామాన్య ప్రజాబుద్ధిని రెచ్చకొట్టే వ్రాతలకంటె శాస్త్రరీత్యా నిర్మించబడి ఎల్లగు చదువవలసినది.

నేను హెచ్చరించుట

పాసింగ్ షో

సిగరెట్లనే కొనుము.

ఇతర పోలిక సిగరెట్లను వదలుము.



ఇవి ఆరోగ్యశాస్త్రప్రకారం శుద్ధి చేయబడి పరిశుభ్రముతోను అసలు కార్కు టిప్పుతోను తయారుచేయబడినవి. ఇవి ఏవిధమైన చెబ్బరలేనివి.

● పాసింగుషో సిగరెట్లు ఆరోగ్యమైన టానిక్కువంటి గుణముకలవి. వీటిలో ఉపయోగించియుండు వర్జినియా పొగాకు మీ బడలికను తీర్చి నరముల కన్నిటికిని బలమును కలిగించును. ఈ సిగరెట్లను పీల్చుటచే మీరు ఆత్మానందమును పొందుదురు.

10 సిగరెట్లు 2½ అణాలు.

GOLDEN IN COLOUR GOLDEN IN QUALITY

PSC/69

బయటిశుభ్రత! ఆరోగ్యమునకు—

అంతశ్శుచి ఆరోగ్యమునకు ప్రథమ సూత్రము. లోపల మలబద్ధము, అజీర్ణము, పసరుమలెంచు కల్మషములు మొదలగు సంకటములలేక శుభ్రముగానున్న శరీరమే ఆరోగ్యమయినది.

మీశరీరము శుభ్రముగానే యున్నది. కాని అంతశ్శుచి ముఖ్యతమమైనదని గుర్తుంచుకొనుడు. ఇది మంచి ఆరోగ్యమునకు పునాది. ప్రతిదినము ఒకగ్లాసు ఆంద్రూసు సేవించిన అంతశ్శుచి చేకూరును. ఈవిధముగా ఆంద్రూస్ దాని శుచిచేయుకార్యమును చేయును. ముందు అది నోటిని, నాలుకను, శుభ్రపర్చి ఆపైని కడుపును స్థిమితపర్చి, అజీర్ణమునకు ముఖ్యకారణమైన పసరును సరిజేయును. ఆంద్రూసు కాలేయమును బలపర్చును పిత్తమును పోగొట్టును. తుదకు అది జబ్బును కల్లజేయు కల్మషమును పోగొట్టుచు సుఖవిరేచనమగునట్లు జేయును. రక్తమును శుభ్రపర్చును, మలబద్ధమును సరిచేయును.

ప్రతిదినము ఒకగ్లాసు ఆంద్రూసును తీసుకొనినతర్వాత మీరు హాయిగాను, శక్తివంతముగాను నుందురు. అది అలవాటుకాదు. ఏలనన ఆ స్వల్పమోతాదు మాత్రమే మీకు గుణము నిచ్చును.

అంతశ్శుచికి వ్రతిదినము వాడుడు

ఆంద్రూసు లివర్ సాల్టు

ANDREWS LIVER SALT

ఆరోగ్యమైన పానీయము, విరేచనకారి, టానిక్ శుభ్రపర్చును—చలువజేయును—హాయిగొల్పును—బలపర్చును.

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్టమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును కృప్తి గలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనినుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.

VIJAYA PHARMACY, TRICHUR.

ఈజిప్టుయుద్ధము

శత్రుపదాతి సేనలను బారతీయసేనలు అడ్డగించుట

ఉభయపక్షములు తగినబలం లేక విజృంభించుటలేదు

బ్రిటిషు, అమెరికను విమానములు శత్రు లారీలను, నావలను నాశనం చేయుచున్నవి

రోమెలుకు నావలలో సరఫరాలు చేరుచున్నవి

కైరో, జూలై 18:—

ఎల్ అలమీనుకు నైరృతి మధ్యమట్టలోని బ్రిటిషు స్థావరములు కొక్కనెదరక వున్నవి.

గురువారం పోరాటమునందు 25 అక్సిసు టాంకులు పడగొట్టబడినవి. అందులో 21 పేలిపోయినవి - అని ఇప్పుడు బయటపెట్టబడెను.

శత్రు బదులుదాడి

ఉత్తర ప్రాంతంలో నిన్న దక్షిణముగా ముందుకుసాగిన బ్రిటిషుసేనలు శత్రుబదులుదాడి ఫలితంగా తాము గెలిచిన కొంత ప్రదేశాన్ని వదలవలసి వచ్చెనని ఒక అధికారప్రకటన తెలిపినది.

అధికారప్రకటన

శనివారం మిట్టమధ్యాహ్నపు అధికార ప్రకటన ఇట్లు తెలిపినది:—

నిన్న ఉత్తరప్రాంతంలో మన సేనలు దక్షిణంగా కొంత ముందుకు సాగినవి. కాని తర్వాత శత్రువు రెండుమార్లు బదులుదాడులు జరిపినందున, తాము గెలిచిన ప్రదేశాన్ని వదలిపెట్టినవి. మధ్యప్రాంతమున శత్రులారీ కాల్బలము జరిపిన దాడి తిరుగగొట్టబడెను. దక్షిణప్రాంతములో మన సంచారవాహినులు చురుకుగా తిరిగినవి. విమానములు మధ్యప్రాంతములోనే ముఖ్యంగా పనిచేసినవి. మన లేలికబాంబర్లలో ఒకటి రవాణా నావలను, టాంకులను దెబ్బతీసినప్పుడు తీవ్రమైన పేలుళ్లు మంటలు లేచినవి. శత్రు విమాన చర్యలు హెచ్చెను. మన ఫైటర్లు అయిదు ఆక్సిసు విమానములను కూల్చివేసినవి. మిత్రమండలి బరువు బాంబర్లు బ్రూకు హార్బరులోని ఒక పెద్ద నావకు, ఒక టాంకరుకు దెబ్బతగిలించినవి. స్టోరేజిప్రాంతమున మంటలేచి వ్యాపించుచుండెను. మాల్టాలో మన ఫైటర్లు తమ కేమీ నష్టం లేకుండా నాలుగు జర్మను ఫైటర్లను కూల్చినవి. నిన్న మనకు మొత్తం 7 విమానములు నష్టమైనవి. కాని ఇద్దరు పైలట్లు క్షేమంగా ఉన్నారు.

యుద్ధప్రాంత వివరము

నిన్న (శుక్రవారం) ఈజిప్టు యుద్ధంలో ముఖ్యపోరాటము మధ్యప్రాంతంలో జరిగిందని లండనులో సాధికారముగా తెలుపబడెను. తూర్పు పడమరలుగా నున్న రుమీసాట్ మిట్టయుద్ధక్షేత్రంలో ప్రముఖంగా కనబడుచున్నది. దానిని పట్టుకొనుటకు జర్మనులు చేయుచున్న మొండిప్రయత్నములవల్ల దాని ప్రాముఖ్యత తెలియగలదు. నిన్నరాత్రి మన సేనలు తమ శ్రేణులలోనికి చొరబడినవని ఇటాలియను రేడియో తెలిపినప్పుడు రుమీసాట్ స్థావరము గురించి చెప్పినట్లున్నది. కైరో అధికారప్రకటనలో ఉత్తర ప్రాంతమున తెలుపబడిన స్థలము నికరంగా తెలియుటలేదు. అది టెలీఎసీ ఈసాగా ఉండవచ్చును. లేదా దానికి దక్షిణమునవే ఉన్న టెలీఎలీ ముఖాడు కావచ్చును. ఏదైనా, అది శత్రుశత్రుఘ్నుల బారుకు బాగా గురియై, పగలు నిలుపుకొనలేకలేనిదిగా నున్నది. అందువల్ల మన యుద్ధసేనల గమనము పారపాటుగా నున్నది.

గురు, శుక్రవారముల యుద్ధం

ఎల్ అలామీన్ నైరృతి నకొత్తగా పట్టుకొన్న మిట్టమీది 8-వ సైన్య స్థావరములు శుక్రవారం నాటి పోరాటం ఆఖరున చెక్కుచెదరకుండా ఉండినదని యుద్ధక్షేత్రమునుండి వచ్చిన కపటి వార్తలు తెలిపినవి.

శుక్రవారం నాడు ఇక్కడ తెలిసినంతవరకు కొత్త టాంకుయుద్ధం జరుగలేదు. ఇండియను డివిజనులూ దళములతో కాల్బలమును రోమెలు మోపెను. శాస్త్రి, వారు తిరగగొట్టబడిరి. తర్వాత వారు పర్దుకొనుచుండినట్లుండెను. కాని రెండోదాడి జరుగలేదు. గురువారం నాటి టాంకుయుద్ధంలో 25 ఆక్సిసు టాంకులు పడగొట్టబడెను. తర్వాత అందులో 21 ని బ్రిటిషువారు పేల్చివేసిరి. ఉత్తరమునుండి నిన్న (శుక్రవారం) ఆస్ట్రేలియనులు దక్షిణంగా ముందుకు వారి దళము మిట్టలలో మొదటి దానిని చేరిరి. తర్వాత రెండోదాని వరకు తూలి వచ్చిరి. కాని ఆక్సిసు వారు కాల్బలము, శతఘ్నులు, ఫైపులు బర్లతో బరులు దాడి జరుగగా అక్కడ నిలవలేకపోయిరి. ఆస్ట్రేలియనులు మొదటి మిట్టకు తగ్గిరి. దానిమీద ఆక్సిసు వారు రెండోదాడి సలిపిరి. ఆస్ట్రేలియనులు ఎంత నిలుపుకొనగలిగిరో తెలియదు.

రోమెలుకు సరఫరాలు

రోమెలుకు నావలలో ఎక్కువ ఎక్కువగా సరఫరాలు చేరుచున్నవని ఇటాలియను వార్తలు సూచించుచున్నవి.

విమాన చర్యలు

శుక్రవారం చీకటి పడునప్పుడు బ్రూకు హార్బరుపై యునైటెడుస్టేట్సు విమానములు తీవ్రంగా బాంబులు వేసినవి. ఒక పెద్ద వర్తకనావకు మాటిగా దెబ్బ తగిలెను. దాని పక్కన నుండిన ఒక టాంకరు తగులబడెను. ఆ వర్తకనావ మోటారునావగా నుండెను. యితర అమెరికను విమానములు బాంబాజలసంధిలో నావలను బాంబుచేసెను.

ఇటాలియను విమానములు నిక్కువగా పనిచేయుచున్నది. వారు యెక్కువగా మెసర్ 202 రకం విమానాలను, కొద్ది ఫైటర్లను వాడుచున్నారు. నిన్న ఆక్సిసు విమానములు పనిచేశ బెర్గులఎల్ అరబ్ ప్రాంతమున మిత్రమండలి విమానావతరణ భూమిపై దెబ్బతీసిరి.

మిత్రమండలి చర్యలలో నావికా విమానములు కొన్ని పనిచేయుచున్నవి. శుక్రవారం రాత్రి కొన్నిజట్లు యుద్ధక్షేత్ర పడమటి భాగమున రస్తాకు కోస్తామధ్య శత్రులారీలపై బాంబులు వేసినవి. అధిక మంటలు లేచినవి.

అనలిస్టు వ్యాఖ్య

అనలిస్టు ఇట్లు వ్యాఖ్యచేసెను:—

ఎల్ అలామీన్ దక్షిణమున మొండి యుద్ధము జరుగుటబట్టి, పోటును విజృంభింపచేయాలనికి రోమెలుకును, జేవరల్ ఆక్లేషకును కూడ తగినంత బలం లేనట్లున్నది ఉగ్రపుపక్షములవారు టాంకులను పొదుపుగా వాడుచూ, శతఘ్నులను ఎక్కువ వాడుచున్నారు.

శత్రువెట్రోలు నాశనము

అలెగ్జాండ్రియా, జూలై 18:—

నిన్న (శుక్రవారం) రాత్రి బ్రిటిషు నౌకాదళ విమానములు బలంగా మెర్సామాట్రూకు పెట్రోలు, అక్కడి రోమెలు టాంకులకు గాను దింపబడిన నాలుగు గాలనుల పెట్రోలు నిల్వల గుట్టపై బాంబులు వేసినవి. పెద్ద మంటలు లేచినవి. కొన్ని బాంబులు ఆ డబ్బాలను దించిన ఒక చిన్ననావకు దగ్గర పడినవి. ఆ నావ పాడయి తర్వాత మునిగి యుండవచ్చును. ఇతర నౌకా విమానములు ఎల్ అలామీన్‌కు సైబుతిన రోమెలు సైన్య శ్రేణుల పెనకవేల శత్రులారీ విడిదిపై బాంబులు వేసినవి. అని కాయిరోకు ప్రత్యేకవిలేఖరి తెలిపినాడు.

బ్రిటిషు తేలిక బాంబర్లు శుక్రవారంనాడు పడమటి యెడారిలో శత్రులారీలపై దాడి జరిపినప్పుడు శత్రుసైనికులు దాగుకొనుటకు పరుగెత్తిరి. మూడు దాడులలో అయిదు బాంబులు తగిలి, తీవ్రమైన పేలుళ్లు, మంటలు లేచినవి. ఫైటరు-బాంబర్లు దాడి జరిపినప్పుడు ఒక శత్రుటాంకు తగులబడినది. ఒక పెట్రోలుడిపో పేలినది. అనేకలారీలు నాశనమైనవి. బ్రీదాడైనవి. శత్రువిమానములను మూడుసార్లు మిత్రమండలి ఫైటర్లు అటకాయించి, అనేక శత్రువిమానములను నాశనం చేసినవి. లేదా పాడుచేసినవి. టోబ్రూకు, బార్డియా, బాంబాలోని శత్రునావలపై దెబ్బతీయబడెను.

ఇవి అన్ని చర్యలలో మన విమానములు ఏమీ నష్టమైనవికాని ఇద్దరుపైలట్లు క్షేమంగా నున్నారని అధికారదర్శిత్వ తెలుపబడెను.

భారతీయ సైనికుల ధైర్యము

ఇప్పుడు ఎల్ అలమీనువద్ద ప్రథమశ్రేణిలో యుద్ధంచేయుచున్న భారతీయసైనికులు బ్రిటిషుబాంబులు, విమానములు నాకి కిచ్చుచున్న ప్రోత్సహాయంతో నుంచిధైర్యంతో నున్నారు. నిన్నటిదినం వారు దాడి జరిపినప్పుడు శత్రులారీలపై బ్రిటిషు విమానములు సరిగా, తీవ్రంగా దాడిజరిపి, అనేక లారీలను నాశనంచేసి, శత్రుసరఫరాలను, మందుగుండు సామగ్రిని నష్టపరచినవి. సంగతిని కండ్లారయాలు ఒత్తోపించినామని ఇండియను సైన్యపరిశీలకుడు వ్రాసెను.

రాయలసీమ - ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రమహాసభాశాఖ బళ్లారిలో స్థాపింపబడుట

సర్ విజయగారి సాహార్దపర్యటనకు ఆహ్వానసంఘ మేర్పడుట

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, జూలై 17:—

నిన్న నీపట్టణమున నరిశేపల్లివారి కళ్యాణమంటపములో జరిగిన సమావేశములో, ఆంధ్రమహాసభాశాఖ ఒకటి స్థాపింపబడెను. 25 మంది కలిగిన సదరు శాఖా సభ్యులు, రావూరు సర్ విజయగారి సాహార్ద పర్యటన సందర్భమున ఆహ్వాన సంఘముగా వ్యవహరింపవలెనని తీర్మానింపబడెను.

ఆగస్టు మొదటివారములో ఆంధ్రమహాసభాధ్యక్షులను సర్ విజయగారు బళ్లారికి ఆంధ్రరాష్ట్రమునకు రాయలసీమవారి సాహార్దత సంపాదించుటకై, వచ్చెదరు. నిన్నటి సమావేశమునకు కె. వేణుగోపాలశెట్టిగారధ్యక్షులు. ఆంధ్రమహాసభాశాఖకు కార్యనిర్వాహకులుగా యీక్రిందివారెన్నుకొనబడిరి:—కుడుదూరు తిమ్మప్పగారు (వర్తకసంఘాధ్యక్షులు) అధ్యక్షులు, చెరుకూరి భీమప్ప, టి. జి. సత్యనారాయణశెట్టిగార్లు ఉపాధ్యక్షులు; ఎస్. రాజగోపాలశెట్టిగారు కార్యదర్శి.

స్త్రీలు దేశసేవకై బాధ్యత వహించవలెను

పండిత నెహ్రూగారి సందేశం

మీరట్, జూలై 17:—

పండిత జవహరిలాలు నెహ్రూగారు మిస్ మృదులాబెన్ గారితో కూడా ఢిల్లీనుండి ఇక్కడకు యీరాత్రి ఉదయం మీరట్ వచ్చారు.

బళ్లాలో జరుగవలసినపనినిగూర్చి ప్రముఖ కాంగ్రెసువారులతో వారు యిష్టాగోష్ఠి సలిపిరి. మధ్యాహ్నమున వర్కర్లసభలో వారు మాట్లాడిరి.

మీరట్‌లో జరుపబడుచున్న స్త్రీల తప్పనిసరికాను వారికి పండిత నెహ్రూగారు సందేశంపంపుతూ సంయుక్తరాష్ట్రస్త్రీలు దేశసేవావిషయంలో తమ్మరు పొందుచుండుట తనకు ఆనందము కలిగిస్తున్నదని తెలిపిరి. భారతదేశము యిక మీద చాల క్లిష్టమగు రోజులను ఎదుర్కొనవలసియుండుననియు, దేశసేవావిషయమున స్త్రీలు కూడా పూర్తిబాధ్యత తప్పక వహించవలసి వచ్చుననియు నెహ్రూగారు తెలిపిరి. భారతదేశ భవిష్యత్తు నిర్ణయము కానున్నకాలమున అందరు సర్వశక్తులతో తోడ్పాటు అవసరమని వారు సందేశమున తెలియజేసిరి.

స్వాతంత్ర్యవిజయాన్ని కోరుతూ శ్రీమతి సరోజినీనాయుడు పండిత గోవిందవల్లభ పంత్ సర్దార్ వల్లభాయి పటేలు డా॥ రాజేంద్రప్రసాదు మున్నగు వారి నుండి కూడా సందేశాలు అందెను.

అఖిలభారత కాంగ్రెసు సంఘసభ

బొంబాయిలో యేర్పాట్లు

బొంబాయి, జూలై 17:—

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ యీదినం సమావేశమై ఆగస్టు 7 తేదియందు ఇక్కడ జరిగే అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశముల ప్రేలిమినరీ ఖర్చుల నిమిత్తం రూ. 2000/- మంజూరు చేసెను. సమావేశాలకు ఏర్పాట్లను సాగించటానికి 7 ఉపసంఘాలుకూడా నియమింపబడెను.

బొంబాయినగరంలో ఆహారపదార్థముల సప్లయి అందరికి సరిగా అందునట్లు చూచుటకు ప్రభుత్వము, కార్పొరేషను, వర్తకులు, సామాన్యజనుల ప్రతినిధులు గల ఒక సంఘమును స్థాపించాలని ప్రభుత్వముపు కోరుతూ ఒక తీర్మానమును బొంబాయి రాష్ట్రీ కాంగ్రెసు సంఘము గాచించెను.

పయ్యి పాలంటర్లను జలపరుచు పర్చేటు నొగుటకు కూడా యీసభలో నిశ్చయింపబడెను.

ఉద్యోగులమార్పులు

ఎం. గోపాలనుగారు బళ్లారి మునిసిపలు కార్యనిర్వాహకాధికారిగా నియమింపబడిరి.

పి. వి. రామకృష్ణమను ఐ. సి. ఎస్., విశాఖపట్నం జిల్లా వర్కపటాం కలక్టరు పెట్టెంబరు 1 నుండి 2 నెలలు సెలవు పొందగలరని.

ఎ. వి. సుబ్రహ్మణ్యయ్యరు ఎల్. ఎల్. బి. పార్లమెంటరీ బోర్డు అధ్యక్షునకు తన రాజీనామాను సమర్పించెను.

శరణాగతులు

కాంగ్రెసు ఉత్తరువులను అనుసరించు టెట్లు?

గాంధిమహాత్ముని ప్రత్యుత్తరము

అహమ్మదాబాదు, జూలై 19:—

నేను హరిజనపత్రికలో గాంధిమహాత్ముడిట్లు వ్రాసెను:—

ఈ దేశమునకు శరణాగతులై వచ్చినవారను తదితరులు కొందరును కాంగ్రెసు ఉత్తరవును అనుసరించుట కష్టసాధ్యముగా నున్నదనియు అట్టివారివిషయములో కర్తవ్యమేమిటనియు, చాలామంది నన్ను అడుగుచున్నారు.

ఈవిషయములో కాంగ్రెసు వర్కింగు కమిటీవారి ఉత్తరువులు చాలా విపులముగానే యున్నవి. అవి తరుణములోనే ప్రకటింపబడినవి. కాంగ్రెసుసభవారు ప్రారంభింపబోవు యుద్యమమునకు సంబంధించిన యుత్తరువులు కావు ఇవి—ప్రజల భద్రతకి ఆత్మరక్షణకు లోపములేకుండా ఉండగల్గుటకై అవసరమైన కార్యపద్ధతులు అవి. కాబట్టి వర్కింగు కమిటీ సూచించి యుండినట్లుగా, సంప్రతి పులకట్లను రాయబారములవల్లను అట్టివారి కష్టనిష్ఠురములను తొలగించుటకు పూనుకొనవచ్చును. ఏదైనా కాంగ్రెసు ఉత్తరువులు విధిగా అనుసరించితీరవలె నని ఆజ్ఞాపూర్వకముగా జారీచేయబడినప్పుడే ఉత్తరువులను విధిగా శిరసావహించవలెను. మితిమీరిన వ్యాపార లాభములను పొందుటకుగాని, దురాశలకుగాని ఇక్కడ అవకాశము లేదు. ప్రత్యేకంగా నొక్కవక్కాణించవలసిన పనిలేదు.

శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారు

చెన్నపట్టణ ఆంధ్ర కాం. సం. అధ్యక్షపదవికి రాజీనామా

శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారిట్లు వ్రాయుచున్నారు:—

గతసంవత్సరము రాజకీయనిర్బంధితుడనుగా జైలులో నున్నప్పుడు చెడిపోయిన నా దేహారోగ్యము ఇంతవరకును గుదుటబడలేదు. నానాటికి నా శరీరదార్ఢ్యము క్షీణించుచున్నది. ముందటివలె బట్టుదలతో చురుకుగా రాజకీయ కార్యములయందు బాల్గొనుటకు మిక్కిలి యశక్తుడనై యున్నాడనని తెలుపుటకు మిగుల జింతిల్లుచున్నాడ. కొంతకాలము పరిపూర్ణ విశ్రాంతి తీసికొనుట అత్యావశ్యకమైయున్నది ప్రస్తుతము నాసకుటుంబము నివసించుచున్న కడపజిల్లా పుల్లంపేటకు బోవనిశ్చయించినాను.

అందువలన నేను బ్రస్తుతము వహించి యుండియు అనారోగ్యస్థితివలన సార్థకము చేయజాలకుండిన చెన్నపట్టణ ఆంధ్రకాంగ్రెసు సంఘ అధ్యక్షపదవికి రాజీనామానిచ్చినాను. ఎచ్చటనున్నను అవసరసమయములలో దేశమాతయొక్క పిలుపు అందినవెంటనే అనారోగ్యస్థితినిగూడ లెక్కింపక తత్క్షణమే రంగమునగూకి ఆమెసేవ జేయుటకు సంసిద్ధుడగు నుండెదను.

మదరాసు రేడియో

సోమవారం, జూలై 20

వార్తలు

తెలుగులో వార్తలు, ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం). ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా. 1-30 గం; సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. వాణిజ్యవార్తలు. సాయం. 6-15 గం. స్థానిక వార్తలు, రాత్రి. 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం, రాత్రి. 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు

వర్తమాన విషయాల ప్రసంగం. ఉద. 7-40 గం. హైస్కూళ్లకై ప్రసారం. (ఇంగ్లీషు) చెన్నరాజధానిలో యుద్ధసహాయ్య యత్నంగూర్చి ప్రసంగం. రాత్రి. 9-0 గం. గ్రామీయులకై ప్రసారం. సాయం. 6-35 గం.

సంగీతం

కే. ఆర్. జయరామయ్యరు (గాత్రం) ఉద. 8-30 గం. మధ్యా. 1-0 గం; పరస్వతి బలరామన్ (గాత్రం) మధ్యా. 2-30 గం. సాయం. 6-45 గం. టి. యస్. జ్ఞానాంబాళ్ (గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి. 9-30 గం. జంత్రసమ్మేళనం. రాత్రి. 7-30 గం; తిరునినావల్లి లోవలె. టి. స్వామినాథ పిళ్లై (మురళి) కే. శివపడివేలుపిళ్లై (ఫిడేలు) ఆర్. మురుగభూపతి (మృదంగం) టి. రాజుపిళ్లై (కంజిర)

వర్ధా కాంగ్రెసు తీర్మానాలు

సర్ సి. పి. గారికి అర్థం కాలేదట

తిరువాంధ్రం, జూలై 18:—

"వర్ధాలో ఆ మహనీయుడు గాంధిగారి ప్రోత్సాహంతో, వారి కృషివలన గావింపబడిన తీర్మానాలను ఎంతో శ్రద్ధగా చదివాను. కాని, వాటిని అర్థంచేసుకోలేకపోయినానని యే చెప్పగలను" అని సర్ సి. పి. రామస్వామియ్యరుగారు, తిరువాంకూరు శాసనసభాధ్యక్షులగు దివానుగారు నేడు సభలో ప్రసంగించుచు చెప్పిరి.

"గాంధిగారు ఇండియాను అరాచకానికి దైవాధీనంగా విడిచిపెడతానని చెప్పినమాట గూడ నా కర్థంకాలేదు. ఇండియాను అరాచకానికి విడిచిపెట్టుట చాలకష్టం. అంతకన్న అరాచకం వస్తుందని తెలుస్తు, దైవానిదే భారం అని విడువడం కూడ మంచిది. కాదు. ఇంగ్లాండు, ఇండియా లందున్న మంచి అనుభవజ్ఞులగు జ్ఞానులు దేశభక్తులకలరు. వారును, హిందూ, ముస్లిము, శిక్కు, పార్సీ, యూరోపియను నాయకులందరు కలిస్తే ఏకీభావం కుదురకపోదు. క్రిప్సుగారి రాకవలన అట్టి ఒడంబడిక కుదురునని చాలమంది అనుకొంటిమి.

అట్టి ఫలితం చేకూరలేదు. ఒకేమారు సులభంగా ఘనకార్యాలు పరిష్కారంకావు. నేను కాంగ్రెసు సభ్యుడనేగాక, అనేకరకముల శాసనసభలయందు అధికారేతర సభ్యునిగాను, సభానాయకుడిగాను పనిచేసినవాడ నగుటచే, నాశక్తికొలది ప్రయత్నించి విభిన్నతెగల వారందరిని కలుపుటకు శక్తివంచనలేక పాటుపడితి. వైస్రాయి గారికి నాసహోద్యోగులకు రాజకీయ సమస్యాపరిష్కారం విషయమున తోడ్పడగల్గినచో ధన్యుడనుగా భావించెదను. ఆ ఘనకార్యము సాధించగల్గినచో ఢిల్లీలో నాసని పూర్తియైనట్లై ఎంచి, తిరిగి యిక్కడకు వచ్చి నా పనినే స్వీకరించగలను.

"గ్లాస్టరుప్రభువుగారు, ఇండియాలో ఐకమత్యం అవసరమనియు, అపుడే భేదభావాలు తొలగి, ఐకమత్యం చేకూరుచున్నట్టి సూచన లగపడుచున్నదనియు సుడివియుండిరి. ఐకమత్యము, ఏకీభావము, ఏకలక్ష్యము, సమష్టి కృషి, వీటియొక్క అవసరము దేశం యొక్క చరిత్రలో యిపుడున్నంతఎక్కువగ యిదివర కెన్నడు లేదు" అని దివాను గారనిరి.

ఉప-ఎన్నికలుండవు

రాజీనామానిచ్చిన మదరాసు అసెంబ్లీ సభ్యుల స్థానములకు అధ్యక్షుస్థానమునకు ఉప ఎన్నికలు జరుగవని అధికారరీత్యా తెలియుచున్నది.

వేదము వేంకటరాయశాస్త్రులవారి

నాటకములు.

ప్రతాపరుద్రీయ నాటకము	రు. 1-4-0
జొబ్బిలియుద్ధ నాటకము	రు. 1-0-0
ఉషా నాటకము (మరల అచ్చయినది)	రు. 1-0-0
శాకుంతల నాటకము	రు. 1-0-0
విక్రమోర్వశీయము	అ. 0-12-0
మాళవికాగ్ని మిత్రము	అ. 0-12-0
నాగానంద నాటకము	రు. 1-0-0
రత్నావళీ నాటిక	రు. 1-4-0
ప్రియదర్శికా నాటిక	అ. 0-8-0
మొత్తము	రు. 8-8-0

ఈ యైదు నాటకములు మొత్తముగా నొకేమారు కొనువారికి రు. 5-0-0 లకే ఒసంగబడును. పోస్టేజి ప్రత్యేకము.

ఉత్తర రామచరిత్రము అచ్చగుచున్నది. దానితో చేరి నాటకముల పూర్తి సెట్టు రు. 6 అగును.

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,
4, మల్లికేశ్వరగుడినందు, లింగిసెట్టివీధి, మదరాసు.

మీ గృహరంగమును కాపాడుకొనుడు

హిందూస్థాన్

జీవితము నేటివలె యింత అనిశ్చయముగా యెన్నడును లేదు. యింతకు మున్నెన్నడును భీమా యింత అవసరముగా నుండలేదు. ఇది మీ ఆశ్రితులకు నిశ్చయముగా జీవనోపాధిని కల్గించును. పాలసీదారుని ఆర్థిక మానసిక ఆందోళన నురికి తప్పించును. ఇంకే యితర విధానము గూడ తీర్చని అవసరము లన్నిటినీ భీమా పాలసీ తీర్చును.

* కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

ఈ క్లిష్ట పరిస్థితులలో సివిలియనులకు అన్నివిధములగు రక్షణలను యిచ్చును. భీమా చేసికొనుటకు ఉన్న దానిని హెచ్చించుటకు యిదే తరుణము. కావున యిపుడే చేయుడు.

హెడ్డాఫీసు:
6-ఎ, సురేంద్రనాథ్ బెనర్జీరోడ్డు,
కలకత్తా.

మద్రాసు బ్రాంచి:
7/67, జైల్ రోడ్డు,
కోయంబత్తూరు.



Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.